www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శనివారం | 22-6-2024 | Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru | ఒంగోలు

26న మంత్రి స్వామి బాధ్యతల స్వీకరణ

ఓఎస్‌డీగా కామేశ్వరరావు

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ఈ నెల 26వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా, తరువాత రెండురోజులకు శాఖలు కేటాయించిన విషయం విదితమే. ఈ క్రమంలో నాలుగైదు రోజులుగా అమరావతిలోని సచివాలయంలో మంత్రులు వారికి కేటాయించిన శాఖల బాధ్యతలను తీసుకొంటున్నారు. ఆ మేరకు డాక్టర్ స్వామి కూడా 26న బాధ్యతలు స్వీకరించనున్నారు. సచివాలయంలో 3వ బ్లాక్ మొదటి అంతస్తులో మంత్రి స్వామికి ప్రభుత్వం చాంబర్‌ను కేటాయించింది. అక్కడ అవసరమైన మరమ్మతులను చేస్తుండగా 26న మధ్యాహ్నం డాక్టర్ సామి బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఇదిలా ఉండగా, మంత్రి స్వామికి ప్రభుత్వం తరఫున ఓఎస్‌డీగా జిల్లాకే చెందిన డిప్యూటి కలెక్టర్ స్థాయి అధికారి శిరిగిరి కామేశ్వరరావు రానున్నారు. గతంలో టంగుటూరు, జరుగుమల్లి మండలాలతో పాటు ఒంగోలు కలెక్టరేట్‌లో తహసీల్దార్ హోదాలో పనిచేసిన కామేశ్వరరావు ఉద్యోగోన్నతి పొంది ఏడాది కాలంగా నంద్యాలలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ప్రాజెక్టుల విభాగంలో పనిచేస్తున్నారు. ఆయనను ఓఎస్‌డీగా నియమించాలని మంత్రి స్వామి జీఏడీ అధికారులకు లేఖ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు రానున్నాయి.


కొండపి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న స్వామి


ఒంగోలు ఎమ్మెల్యేగా జనార్దన్


కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర


మార్కాపురం ఎమ్మెల్యేగా నారాయణరెడ్డి


గిద్దలూరు ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డి


ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేగా విజయ్‌కుమార్


అద్దంకి ఎమ్మెల్యేగా రవికుమార్

..అనే నేను...

- కొలువుదీరిన కొత్త ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం
- ఉత్సాహంగా కార్యక్రమం
- ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల సంబరాలు చేసుకున్న పార్టీశ్రేణులు


పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరి

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి): తాజా ఎన్నికల్లో గెలుపొందిన కొత్త ఎమ్మెల్యేలు శాసనసభలో కొలువుదీరారు. అసెంబ్లీలో శుక్రవారం వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. 16వ శాసన సభకు ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 13న జరగ్గా ఓట్ల లెక్కింపు ఈ నెల 4వతేదీన జరిగిన విషయం విదితమే. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కౌంటింగ్ ముగిసిన వెంటనే సంబంధిత నియోజకవర్గాల ఆర్వోలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అప్పటినుంచి మరుసటి రోజు రాత్రి ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాల వారీ గెలుపొందిన ఎమ్మెల్యేల జాబితాతో గెజిట్ ప్రకటించింది. పక్షం రోజుల తరువాత అసెంబ్లీలో సభ్యులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం జరిగింది.


కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి

తొలుత స్వామి.. ఆ తర్వాత ఎమ్మెల్యేలు

రెండు రోజులపాటు జరిగే 16వ శాసనసభ సమావేశాలు అమరావతిలోని అసెంబ్లీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రారంభం కాగా తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ తరువాత వరుసగా ఆయన మంత్రివర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి అనంతరం అక్షరక్రమంలో వ్యక్తుల పేర్ల ప్రకారం ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ ప్రకారం చంద్రబాబు కేబినెట్‌లో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌లు తొలుత ప్రమాణ స్వీకారం చేయగా అనంతరం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అయిన దామచర్ల జనార్దనరావు, బీఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.


చీరాల ఎమ్మెల్యేగా కొండయ్య

బీఎన్ ఇంగ్లీషులో.. మిగతా వారు తెలుగులో..

సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఇంగ్లీషులో ప్రమాణస్వీకారం చేయగా మిగిలిన వారు తెలుగులో చేశారు. ఇంచుమించు అందరూ దైవసాక్షిగా ప్రమాణం చేశారు. తొలుత శాసనసభ్యునిగా రాజ్యాంగం పట్ల విశ్వాసం, విధేయతా చూపుతానని ప్రమాణం చేసి అనంతరం అసెంబ్లీలో సభ్యులు అయినందున సభా నియమాలు, నిబంధనలకు కట్టుబడి ఉంటానని ప్రమాణం చేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా శాసనసభ సమావేశం శనివారం కూడా జరగనుంది. అందులో స్పీకర్ ఎన్నిక జరగనుండగా ఆ సమావేశం ముగిసిన అనంతరం ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలకు తిరిగి రానున్నారు.


దర్శి ఎమ్మెల్యేగా శివప్రసాద్‌రెడ్డి


వైపాలెం ఎమ్మెల్యేగా చంద్రశేఖర్

పలు ప్రాంతాల్లో సంబరాలు

శాసనసభ్యులుగా ఎన్నికయిన వారు శుక్రవారం అసెంబ్లీలో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. ఒంగోలులోని దామచర్ల కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు నేతృత్వంలో స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కనిగిరి, పామూరు ఇతర పలు ప్రాంతాల్లో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.


ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో దామచర్ల జనార్దన్ చిత్రపటం పట్టుకుని ఆనందంతో మిఠాయిలు పంచుతున్న మంత్రి శ్రీను, కొఠారి నాగేశ్వరరావు, శ్రీరామమూర్తి, మదన్ తదితరులు

ఎయిడెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

ఒంగోలు(విద్య), జూన్ 21: జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఎయిడెడ్ పోస్టుల భర్తీకి గత ప్రభుత్వం మోకాలడ్డటంతో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. విద్యాశాఖ అధికారులు వాటిని అమలుచేయకపోవడంతో యాజమాన్యాలు అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కోర్టుల్లో న్యాయపరమైన వివాదాల నేపథ్యంలో పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు. సాధారణ ఎన్నికలకు పూర్వం గిద్దలూరు సెయింట్‌పాల్స్ యాజమాన్యంలోని హైస్కూళ్లు ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 14 పోస్టుల భర్తీకి అనుమతిచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో పోస్టుల భర్తీ నిలిపివేశారు. ఎన్నికల సంఘం మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఎత్తివేయడంతో ఈ పోస్టుల భర్తీకి కమిషనర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. జె.పంగులూరు మండలం ముప్పవరం హైస్కూలు, ఒంగోలు ఏబీఎం హైస్కూలు, గుడిపాటిపల్లి కేవీఎం హైస్కూలు, చీరాల రామకృష్ణాపురం ఎంఎస్ హైస్కూల్‌లో పోస్టుల భర్తీకి కమిషనర్ అనుమతించారు. ఈ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు.


అరక దున్నుతున్న చైర్మన్ యశ్వంత్, ఈడీ శ్రీధర్‌బాబు

అప్రమత్తత లేకుంటే అవస్థలే

ప్రపంచ దేశాల్లో పెరిగిన పొగాకు పంటతో ఇక్కడా ఇబ్బందులే

రైతులకు బోర్డు చైర్మన్, ఈడీ స్పష్టీకరణ

ఒంగోలు-2 కేంద్రంలో ఉత్సాహంగా సాగిన ఏరువాక

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి) : రానున్న రోజుల్లో పొగాకు సాగులో రైతులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్, ఈడీ శ్రీధర్‌బాబులు సూచించారు. ప్రపంచ దేశాలలో పంట అధికంగా సాగైందని, ఆ ప్రభావం వచ్చే ఏడాది ఇక్కడ మార్కెట్‌పై ఉంటుందని చెప్పారు. పొగాకు రైతులు ఏటా నిర్వహిస్తున్న ఏరువాక కార్యక్రమాన్ని ఒంగోలు-2 వేలం కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించారు. వేలం కేంద్ర రైతు కమిటీ అధ్యక్షుడు వడ్డెళ్ల వరప్రసాద్, ఇతర రైతు ప్రతినిధులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బోర్డు చైర్మన్, ఈడీ, అధికారులు, కంపెనీల మేనేజర్లు అరకలు కట్టి పొలం దున్నారు. మూడు జతల ఎడ్లతో ఏరువాక సాగింది. అక్కడ వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరలు వచ్చే ఏడాది ఉండే అవకాశాలు లేవన్నారు. వాస్తవ పరిస్థితిని గుర్తించి పంట సాగు, ఉత్పత్తిని బోర్డు అనుమతి మేరకే చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ధరలను చూసి రైతులు వచ్చే సీజన్‌కు భారీగా పొలం కౌలుకు, బ్యారన్ అద్దెలు పెంచి తీసుకొంటున్నారని, దానివల్ల ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. బ్రెజిల్, జింబాబ్వే, చైనాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్నందున ఆ ప్రభావం వచ్చే ఏడాది ఇక్కడ ధరలపై పడుతుందని చెప్పారు. ఈ ఏడాది కూడా అపరాధ రుసుం రద్దుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, ఈడీలతోపాటు అధికారులు, వివిధ కంపెనీల మేనేజర్లు, పలువురు రిటైర్డ్ మేనేజర్లను రైతు ప్రతినిధులు సన్మానించారు. బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసు, డైరెక్టర్లు ప్రసాదరావు, బ్రహ్మయ్య, బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, జీపీఐ, ఐటీసీ ప్రతినిధులు ప్రభాకర రావు, శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఆర్ఎం లక్ష్మణరావు పాల్గొన్నారు.



దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువలా జరుగుతున్నాయి. విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలుగొందుతోంది. శుక్రవారం మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లు రాజ్యలక్ష్మి, గోదాదేవి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని విశేషంగా అలకరించారు. అనంతరం హనుమంతవాహనంపై స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు.



సూర్య నమస్కారాలు చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ సునీల్, పతంజలి శ్రీనివాసరావు


యోగా ఉత్సవాల్లో చిన్నారి భరతనాట్యం

యోగా సాధనతో ఆరోగ్యమైన జీవితం

- కలెక్టర్ దినేష్‌కుమార్
- ఘనంగా యోగా దినోత్సవం

ఒంగోలు(కల్చరల్/క్రైం), జూన్ 21 : నిత్యం యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవనంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా జైలులో సూపరింటెండెంట్ వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగాసనాల ప్రదర్శనలో కలెక్టర్, ఎస్పీ, జైలు అధికారులు, ఆయుష్ అధికారులు, ఖైదీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జైలు ప్రాంగణంలో నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. రోజూ ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

యోగాపై యువతలో అవగాహన పెంచేందుకు ఇటీవల 3200 మంది విద్యార్థులతో యోగాసనాలు, సూర్యనమస్కారాలు నిర్వహించామన్నారు. యోగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజెప్పేందుకు జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ సునీల్ మాట్లాడుతూ యోగా సాధన వల్ల ఖైదీలలో ఉత్సాహం, మానసిక పరివర్తన కలుగుతుందన్నారు. జైలు సూపరింటెండెంట్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 10 రోజులుగా పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖైదీలకు యోగాసాధన కార్యక్రమం, సూర్యనమస్కారాలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్ రమేష్, ఆయుష్ శాఖ ఆర్డీ డాక్టర్ పద్మావతి, ఎస్ఎంవో డాక్టర్ భ్రమరాంబ, జీజీహెచ్ ఆర్ఎంవో డాక్టర్ చైతన్య వర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ భీమ్‌నాథ్, ఎంఈవో కిషోర్ బాబు పాల్గొన్నారు.


పొదిలిలోని ప్రభుత్వ పాఠశాలలో ఆసనం వేసిన బాలికలు

దొడ్డవరం తాగునీటి పథకం నిధుల దుర్వినియోగంపై విచారణ

మద్దిపాడు, జూన్ 21: దొడ్డవరం తాగునీటి పథకం నిధుల దుర్వినియోగంపై విచారణ శుక్రవారం విచారణ జరిగింది. పంచాయతీ పాలకులు, అధికారులు నిధులు స్వాహా చేసి విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో మంచినీటి పథకం నిలిచిపోయింది. ఈక్రమంలో స్థానికుల ఫిర్యాదు మేరకు దొడ్డవరం పంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్డీ కె.రఘుబాబు విచారణ చేపట్టారు. పంచాయతీలో దాదాపు రూ.35 లక్షల నిధులు ఉండగా తాగునీటి పథకానికి సంబంధించి రూ.10 లక్షల విద్యుత్ బకాయిలు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేశారు. అప్పటి కార్యదర్శి అజయ్ కీర్తి పంచాయతీకి సంబంధించిన విధులను నిర్వహించే సర్పంచ్ పూనూరి సుబ్బారావు, వార్డ్ మెంబర్ భీమవరపు వెంకట్రావులు కలిసి రూ.35 లక్షలను వసూలు చేశారు. అయితే రూ.10 లక్షల విద్యుత్ బిల్లులు చెల్లించి మిగతా సొమ్మును పూనూరి సుబ్బారావు, అజయ్ కీర్తి సొంత ఖాలోకి జమచేసుకున్నారని ఈవోఆర్డీ తెలిపారు. మరొకరోజు విచారణ తర్వాత నివేదికను పంచాయతీ అధికారికి అందజేస్తామని రఘుబాబు తెలిపారు.







కనులపండువలా
వరాహ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు

హనుమంతు, గరుడ వాహనాలపై విహరించిన స్వామివారు ● విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా దేవస్థానం





హనుమంత వాహనంపై విహరిస్తున్న స్వామివారు

చండీ మేళాన్ని వాయిస్తున్న కేరళ కళాకారులు

సింగరాయకొండ, జూన్ 21 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు కనులపండువలా జరుగుతున్నాయి. ఆరో రోజైన శుక్రవారం మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లు రాజ్యలక్ష్మీ, గోదాదేవి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని విశేషంగా అలకరించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారు భక్తులకు మోహిని రూపంలో దర్శనమిచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి స్వామివారు గరుడ వాహనంపై కొలువుదీరారు. గరుడ సేవ సందర్భంగా చేసిన పూల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. కాగా శుక్రవారం తెల్లవారుజామునా స్వామి హనుమంత వాహనంపై గ్రామ పురవీధుల్లో విహరించారు. ఈ సందర్భంగా కేరళ కళాకారులు వాయించిన చండీమేళం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పి.కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాలక్ష్మీనరసింహాచార్యులు, అర్చక లక్ష్మీనరసింహాచార్యులు, నందకిషోర్, యాజ్ఞీకం సుదర్శనాచార్యులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాల్గొన్నారు. రాత్రికి శ్రీకృష్ణ యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాటకచేరి దేవస్థానం తరఫున ఏర్పాటు చేసిన కోలాటం, భక్తచింతామణి నాటకం భక్తులను అలరించాయి.

మెట్లపూజ చేసిన మహిళా భక్తులు

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా మహిళా భక్తులు స్వామివారికి మెట్లపూజ చేశారు. అలా చేయడం వల్ల తాము అనుకున్న కోరికలు నెరవేరతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నేపథ్యంలో గరుడసేవకు అధికసంఖ్యలో తరలివచ్చిన మహిళలు పసుపు, కుంకమలతో స్వామి మెట్లను అలంకరించి పూజించారు.

నేడు వసంతోత్సవం

స్వామికి శనివారం ఉదయం చప్పరసేవ జరుగుతుంది. రాత్రికి వసంతోత్సవం ఉంటుంది. అనంతరం తెల్లవారు జామున గజవాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. గజోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ యాదవ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో సినీ పాటకచేరి, దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీరామంజనేయ యుద్ధం, ప్రత్యేక నాదస్వర కచేరి ఏర్పాటు చేశారు.

విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

● రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ సుశీల

ఒంగోలు(క్రైం), జూన్ 21: జిల్లాలో పలు విద్యాసంస్థలకు చెందిన బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని రవాణాశాఖ కార్యాలయంలో బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీటీసీ సుశీల మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీల బస్సు డ్రైవర్లు పూర్తిగా ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రధానంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం తాగి వాహనం నడపకూడదని ఆమె హితవు పలికారు. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులను క్షేమంగా వారి ఇళ్ల వద్ద దించాల్సిన బాధ్యత బస్సు డ్రైవర్ చేతుల్లో ఉంటుందని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగే సమయంలో కచ్చితంగా వారు నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే బస్సును ముందుకు కదిలించాలని సూచించారు. బస్సు ప్రతిరోజు నడిపేందుకు అనువుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించాలని కోరారు. కాగా సదస్సుకు సుమారు 200 మంది డ్రైవర్లు హాజరవగా, వారందరికీ ఉచితంగా ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంవీఐలు ఎ.కిరణ్ ప్రభాకర్, కె.రామచంద్రరావు, సురేంద్రప్రసాద్, రవినాయక్ తదితరలు పాల్గొన్నారు.



డ్రైవర్లకు వైద్య పరీక్షలు చేయిస్తున్న డీటీసీ సుశీల



కారు ఢీకొని మోటార్‌సైక్లిస్టు దుర్మరణం

ఒంగోలు(క్రైం), జూన్ 21: కారు ఢీకొని మోటార్‌సైక్లిస్టు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి 12.30 గంటలకు చీరాల రోడ్డులో మద్దిరాలపాడు సమీపంలో శ్రీజీ కాలేజీ వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో ఒంగోలు నగరం భాగ్యనగర్ 4వలైన్‌లోని 7 అడ్డరోడ్డులో నివాసం ఉంటున్న గాదె వెంకటసత్యనారయణరెడ్డి(35)మృతిచెందాడు. వివరాలలోకి వెళితే.. వెంకటసత్యనారాయణరెడ్డి గురువారం రాత్రి 11.30కు ఇంటి నుంచి మోటార్ సైకిల్‌పై బయలుదేరి వెళుతూ మార్గమధ్యలో ప్రమాదానికి గురయ్యాడు. అయితే రాంగ్‌రూట్‌లో మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో వెంకట సత్యనారాయణరెడ్డి పైగా కారు వెళ్ళడంతో తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెల్లంపల్లి వాటర్‌ట్యాంక్ పరిశీలన

మద్దిపాడు, జూన్ 21: వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేసినా కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఉద్దేశంలో డీఎల్‌పీవో పద్మ శుక్రవారం వెల్లంపల్లి వాటర్ ట్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాటర్‌ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే స్వచ్ఛమైన నీరును ప్రజలకు అందించవచ్చన్నారు. గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామ కార్యదర్శి సీహెచ్.మాధవితో మాట్లాడారు. అనంతరం సర్పంచ్ చిట్టిబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, ఎంపీటీసీ అద్దేపల్లి లక్ష్మీదుర్గభవానీలు తమ గ్రామానికి కొత్తగా వాటర్‌ట్యాంకు నిర్మాణం చేపట్టాలని డీఎల్‌పీవోను కోరారు.



వాటర్‌ట్యాంకును పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (APCZMA),

ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ - 520007

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

(శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క కోస్టల్ మేనేజ్మెంట్ ప్లాన్లు (CZMPs) ఖరారు కోసం)

కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్ జి.ఎస్.ఆర్. 37(E) తేదీ: 18.01.2019 అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తీరం మొత్తం విస్తరణ కొరకు కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్‌ను భారత ప్రభుత్వంచే ఆమోదించబడిన నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్, మేనేజ్మెంట్ (NCSCM), చెన్నై) వారు తయారుచేయబడమైనది. ప్రాజెక్ట్ యొక్క సారాంశం మరియు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాకు సంబంధించిన **ప్రజాభిప్రాయ సేకరణ** యొక్క వివరాలు దిగువ తెలపడమైనది.

1.	ప్రాజెక్ట్ ప్రతిపాదకుడు	మెంబర్ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ అథారిటీ (APCZMA), ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007
2.	కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ల (CZMPలు) సిద్ధం చేయబడిన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాకు సంబంధించిన స్థానిక ప్రాంతాల జాబితా	**మనుబోలు మండలం:** బద్దెవోలు (గ్రామం), కట్టువపల్లె (గ్రామం), కొలనుకుదురు (గ్రామం) **వెంకటాచలం మండలం:** ఈదగాలి (గ్రామం), ఈపూరు బిట్-II (గ్రామం), ఫూడిపర్తి (గ్రామం), ఫుంజులూరుపాడు (గ్రామం) **ముత్తుకూరు మండలం:** ఈపూరు బిట్-IA (గ్రామం), ఈపూరు బిట్-1B (గ్రామం), కృష్ణపట్నం (గ్రామం, ముత్తుకూరు (గ్రామం), నరికెళ్లపల్లి (గ్రామం), నేలటూరు (గ్రామం), పైనాపురం (గ్రామం) **తోటపల్లి గూడూరు మండలం:** అనంతపురం (గ్రామం), ఈదురు-II (గ్రామం), కోడూరు-I (గ్రామం), శివరాంపురం (గ్రామం), వెంకన్నపాలెం (గ్రామం). **ఇందుకూరుపేట మండలం:** కొరుటూరు (గ్రామం), మైపాడు (గ్రామం), గంగపట్నం (గ్రామం), కుడితిపాళెం (గ్రామం), ముదివర్తిపాలెం (గ్రామం), మైపాడు (గ్రామం). **విడవలూరు మండలం:** దండిగుంట (గ్రామం), ముదివర్తి (గ్రామం), ఊటుకూరు (గ్రామం), వరిణి (గ్రామం) **అల్లూరు మండలం:** అల్లూరు (గ్రామం), గోగులపల్లె (గ్రామం), ఇసకపల్లె (గ్రామం), పూరిణి (గ్రామం) **బోగోలు మండలం:** అల్లిమడుగు (గ్రామం), జువ్వలదిన్నె (గ్రామం), మల్లాయపాళెం (గ్రామం), ముంగమూరు (గ్రామం), **కావలి మండలం:** చెన్నయపాళెం (గ్రామం), తాళ్లపాళెం (గ్రామం), తుమ్మలపెంట (గ్రామం), **ఉలవపాడు మండలం:** చౌకిచర్ల (గ్రామం), రామాయపట్నం (గ్రామం), కరేడు (గ్రామం) **గుడ్లూరు మండలం:** మోచర్ల (గ్రామం), రావూరు (గ్రామం)
3	ప్రాజెక్ట్ కార్యాచరణ	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా యొక్క కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్లు
4	బహిరంగ విచారణ తేది/ ప్రదేశం / సమయం	తేది:23.07.2024 సమయం: ఉదయం 11.00 గంటలకు ప్రదేశం : తిక్కన ప్రాంగణం, జిల్లా కలెక్టరేట్ ఆవరణ, నెల్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా.
5	CRZ నోటిఫికేషన్, 2019 యొక్క అనుబంధం IV, పేరా 6 నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా, APCZMA నోటిపై చేయబడిన ప్రకారం కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్లు ఖరారు చేయడానికి ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీ చేయడమైనది.	
6	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా యొక్క డ్రాఫ్ట్ CZMP విస్తృత ప్రచారం కోసం ఆంధ్ర ప్రదేశ్ కోస్టల్ మేనేజ్మెంట్ అథారిటీ websiteలో ప్రచురించబడ్డాయి https://apczma.ap.gov.in/UI/home.aspx. మరియు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంబంధించిన డ్రాఫ్ట్ CZMP, సంక్షిప్త సారాంశం నివేదికలు (ఇంగ్లీష్ & తెలుగు) & ల్యాండ్ యూజ్ ల్యాండ్ కవర్ (LULC) మ్యాప్లు ప్రజల పరిశీలనార్థం ఈ క్రింద పేర్కొనబడిన కార్యాలయంలో అందుబాటులో ఉంచడమైనది.	
	i. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	ii. జిల్లా అటవీ అధికారి ఆరి కార్యాలయం, చంద్రమౌళినగర్, నెల్లూరు.	
	iii.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, నెల్లూరు	
	iv.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ఒంగోలు, ప్రకాశం జిల్లా	
	v.సబ్-కలెక్టర్ వారి కార్యాలయం, కందుకూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	vi. రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	vii. రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ వారి కార్యాలయం, కావలి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	viii. వైస్ ఛైర్మన్ వారి కార్యాలయం, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, డోర్ నెం: 26-1-355,1వ అంతస్తు, సాయిబాబా ఆలయం దగ్గర, బి.వి.నగర్, నెల్లూరు-524002.	
	ix. జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయం మత్స్యశాఖ, నెల్లూరు	
	x. జిల్లా పర్యాటక అధికారి వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	xi.జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎ.కె.నగర్, నెల్లూరు	
	xii.సహాయక డైరెక్టర్ వారి కార్యాలయం, ల్యాండ్ & సర్వే డిపార్ట్మెంట్, కలెక్టరేట్, నెల్లూరు	
	xiii.ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ, ఆంధ్రప్రదేశ్, సెక్రటేరియట్ కాంప్లెక్స్, బిల్డింగ్ నెం.4, గ్రౌండ్ ఫ్లోర్, వెలగపూడి, గుంటూరుజిల్లా.	
	xiv.జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, విజయవాడ-520010.	
	xv.మెంబర్ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (APCZMA). ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ -520 007.	
	xvii.జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, 3వ అంతస్తు, పర్యావరణ్ భవన్, N.T. రోడ్, తిరుపతి-517501	
	xviii. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం.1, ప్రశాంతినగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు క్లబ్ దగ్గర, నెల్లూరు - 524003	
	xix. తహసిల్దార్ వారి కార్యాలయాలు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట, విడవలూరు, అల్లూరు, బోగోలు, కావలి, ఉలవపాడు, గుడ్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా	
	xx. మండల పరిషత్ అభివృద్ధి ఆఫీసర్ వారి కార్యాలయాలు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట, విడవలూరు, అల్లూరు, బోగోలు, కావలి, ఉలవపాడు, గుడ్లూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా	
	xxi. పైన పేర్కొనబడిన అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు	

ప్రభావిత ప్రాంతాలలోని సంస్థలు /శాఖలు/స్థానిక కమ్యూనిటీలు/ప్రజలు/ఎన్‌జిఓలు తదితరులు వారు సిజెడ్ఎంపి ముసాయిదా పై తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు లేక అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోగా తెలుగు లేదా ఆంగ్ల భాషలలో మెంబర్ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ తీర మండల నిర్వహణ అథారిటీ (APCZMA), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007 వారికి వ్రాతపూర్వకంగా పోస్టు ద్వారా లేదా apczma2016@gmail.com ఈమెయిల్ ద్వారా లేదా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి యొక్క దిగువ సంతకందారుకు వేరు విధంగా పంపవచ్చును. మరియు / లేదా పైన తెలిపిన తేదీన, ప్రదేశమున, సమయము నందు జరుగు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయములను తెలియచేయవచ్చును.

ప్రదేశము: నెల్లూరు
తేది: 21.06.2024

సం// ఎన్విరాన్మెంట్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు
మెంబర్ సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ, విజయవాడ వారి తరఫున



జిల్లాలో ఇసుక నిల్వలు తనిఖీలు

• 44 వేల టన్నులు గుర్తించిన అధికారులు

ఒంగోలు(క్రైం), జూన్21: జిల్లాలో ఇసుక నిల్వలను మైన్స్ శాఖ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. ప్రస్తుతం 44 వేల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర మైనింగ్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా ఉన్న ఇసుక నిల్వ కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, జరుగుమల్లిలో ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయి. అయితే ఒంగోలు మార్కెట్ యార్డులోని ఇసుక నిల్వ కేంద్రం, జరుగుమల్లిలో రెండు కేంద్రాలలో మొత్తం 44 వేల టన్నులు ఇసుక ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు జిల్లా మైనింగ్ అధికారి జగన్నాథరావు ఒంగోలులోని మార్కెట్ యార్డు ఇసుక నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా అయా ప్రాంతాలలో ఎస్ఈబీ అధికారులు, రెవెన్యూ అధికారులు ఇసుక నిల్వ కేంద్రాలను తనిఖీలు నిర్వహించి నివేదికలను కలెక్టర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు అందించే వరకు ఇసుక తరలింపు చేయకూడదని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిస్తున్నది

జడ్పీస్థాయీ సంఘాల సమావేశ తేదీల మార్పు

• జిల్లా పరిషత్ సీఈవో మాధురి

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన నిర్వహించాల్సిన జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాన్ని 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.మాధురి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని సౌత్ బైపాస్ రోడ్డులోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి గ్రామీణాభివృద్ధి కమిటీ, వ్యవసాయ స్థాయి కమిటీ, విద్య, వైద్య సేవలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రణాళిక, ఆర్థిక విషయాలు, పనులు మొదలైన పలు స్థాయీ కమిటీల సమావేశం ఉంటుందన్నారు. కనుక సంబంధింత అధికారులందరూ తమ స్థాయీ సంఘ సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతి

తాళ్లూరు, జూన్ 21: మండలంలోని తూర్పుగంగవరంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. దర్శి మండలం చెరువుకొమ్ముపాలెంకు చెందిన ముత్తుకూరు బ్రహ్మయ్య(40) కొంత కాలంగా మేదరమెట్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన తల్లి తూర్పుగంగవరంలో ఉంటుంది. శుక్రవారం ఉదయం తల్లిని పలకరించి తిరిగి మోటారు సైకిల్‌పై మేదరమెట్లకు తిరిగి బయలుదేరాడు. ఈక్రమంలో గ్రామంలోని జాహ్నవి స్కూల్ వద్దకు వెళ్లగానే రోడ్డుపై పడిన గుంతలను తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బ్రహ్మయ్య మధ్యాహ్నం మృతి చెందాడు. ఒంగోలు పోలీసులు తాళ్లూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు స్థానిక హెచ్‌సీ కోటిరెడ్డి కేసు నమోదు చేశారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నేడు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు సత్యలకు పౌరసన్మానం

టంగుటూరు, జూన్ 21 : టంగుటూరులో రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ, ఎమ్మెల్యేలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, దామచర్ల జనార్దన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యలకు శనివారం సాయంత్రం పౌరసన్మానం చేయనున్నట్లు టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు చెప్పారు. శుక్రవారం వేరువేరుగా జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక మసీదు సెంటర్‌లో శనివారం సాయంత్రం 7గంటలకు వేడుక ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని టీడీపీ శ్రేణులంతా హాజరుగావాలని కోరారు

పంచాయతీ నిధుల గోల్‌మాల్‌పై లెక్క చెప్పాలి

తర్లుపాడు, జూన్ 21: 'తర్లుపాడు పంచాయతీకి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు అడిగితే కేసులు పెడతావా' అంటూ పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్లుపాడు పంచాయతీలో 8 నెలల నుంచి రూ.25లక్షల నిధులు డ్రా చేయడంపై టీడీపీ కార్యకర్త వెంకటేశ్వర్లు, మరికొంత మంది గురువారం సమాచారం అడిగారు. అయితే సదరు కార్యదర్శి సమాచారం ఇవ్వకపోగా, తనను బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో టీడీపీ నాయకులు కందుల రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యదర్శిని కార్యకర్తలు చుట్టుముట్టారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ మూడేళ్ల నుంచి తర్లుపాడు పంచాయతీకి విడుదలైన నిధుల్లో అవకతవకలు జరిగాయన్నారు. పంచాయతీ కార్యదర్శి వైసీపీ నాయకులకు తొత్తులుగా మారి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా నిధులు ఎలా మార్చావని కార్యదర్శిని ప్రశ్నించాడు. మూడేళ్ల నుంచి పంచాయతీకి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలను ఎం-బుక్‌తో సహా బిల్లుల వివరాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని టీడీపీ నాయకులు అర్జీ ఇచ్చారు. ఈ అవకతవకలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి

• జేసీ గోపాలకృష్ణ



రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు(కల్చరల్), జూన్ 21 : రేషన్‌కార్డుదారులకు సరఫరా చేసే బియ్యం, కందిపప్పు, నూనె నాణ్యమైనవిగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒంగోలులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి అక్కడి సరుకుల నాణ్యతను పరిశీలించారు. సరుకుల నాణ్యతతో పాటు వాటి పరిమాణం కూడా నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. కందిపప్పు ప్యాకెట్లను తూకం వేసి చూశారు. రేషన్ సరుకుల నిల్వకు సంబంధించిన రికార్డుల నిర్వహణ కూడా పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. వీటికి సంబంధించిన రికార్డులను జేసీ పరిశీలించారు. కార్యక్రమలో ఆర్డీవో జీవీ.సుబ్బారెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, తూనికలు, కొలతలశాఖ అధికారులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలపై సమీక్ష

ఇటీవల కాలంలో కూరగాయల ధరలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, కూరగాయల వ్యాపారులు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం టమోటా ధరలు అత్యధికంగా ఉన్నాయని, చిత్తూరు జిల్లాలోని మార్కెట్ల నుంచి ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించి దిగుమతి చేసుకొని సరసమైన ధరలకు లాభనష్టాలు లేని విధంగా రైతు బజారుల్లో అమ్మాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలానే రైతులు తమ కూరగాయలను రైతు బజారుల్లో ప్రత్యక్షంగా గాని లేదా ఆసక్తి ఉన్న వారు పరోక్ష పద్ధతిలో మంచి ధరకు అమ్మటానికి ముందుకు రావాలన్నారు. కూరగాయల కొరతను కృత్రిమంగా సృష్టించి, నిల్వచేసి ధరలు పెంచే వ్యాపారులను కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులను జేసీ ఆదేశించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి రాదాడి పోటీలు



బండిని లాగుతున్న ఎడ్ల జత



ఎడ్ల యజమానికి జ్ఞాపికను అందజేస్తున్న టీడీపీ నేతలు

సింగరాయకొండ, జూన్ 21 : వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రాదాడి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకాశం, బాపట్ల, గుంటూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాలకు చెందిన 18 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. వీటిలో తెలంగాణకు చెందిన ఎడ్ల జత కూడా పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలు అర్ధరాత్రి వరకూ ఉత్సాహంగా కొనసాగా వాటిని తిలకించేందుకు భారీగా ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



చీమకుర్తి హైస్కూలులో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల యోగాసనాలు

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒంగోలు నగరంలో శుక్రవారం పలు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మాంటిస్సోరి స్కూల్‌లో స్కూల్‌లో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ శబరినాథ్ యోగా వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీమకుర్తి పట్టణంలో..

చీమకుర్తి: అంతర్జాతీయ యోగా దినోత్సవం చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిపారు. అమ్మ క్యాంటీన్, ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ జవహర్, హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం విద్యార్థులకు యోగా ప్రాధాన్యతను వివరించారు. తదుపరి విద్యార్థులు ఆసనాలు వేశారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఏఎన్‌వో కె.వెంకటేశ్వర్లు, పీఈటీ శ్రీనివాసరావు, వెల్లంపల్లి రంగా పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో..

సంతనూతలపాడు: పేర్నమిట్ట జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు పార్వతి యోగాసనాలను వేయించారు. ఎన్‌సీసీ ఫస్ట్ అధికారి బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక ఎండ్లూరు డొంకవద్ద నున్న ట్రిపుల్‌ఐటీ ఒంగోలు క్యాంపస్‌లో యోగా శిక్షకులు పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో పలు ఆసనాలను వేయించారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో ఆత్మవిశ్వాసం

నాగులుప్పలపాడు: యోగాతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఎన్‌సీసీ అధికారి నన్నెబోయిన వెంకటప్పయ్య పేర్కొన్నారు. బీనిడమానూరు జడ్పీ పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. నాగులుప్పలపాడులో ఏపీవో పాలేటి వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన యోగా డేలో ఆ శాఖ పీడీ అర్జునరావు ఉద్యోగులు, కూలీలతో కలిసి యోగాసనాలు చేశారు. ఏపీవో రవి పాల్గొన్నారు. అమ్మనబ్రోలు హైస్కూలులో పీడీ ఎస్.కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంఈవోలు రవి, రమణయ్య, హెచ్‌ఎం సత్యవతి పాల్గొన్నారు.



నిడమానూరులో యోగాసనాలు



యోగా చేస్తున్న పీడీ అర్జునరావు

ప్రభుత్వ స్కూళ్లలోనే నాణ్యమైన విద్య : ఎంఈవో



అమ్మనబ్రోలులో విద్యార్థుల మానవహారం



కొండపిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

నాగులుప్పలపాడు, జూన్ 21 : ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవోలు తిరుమలశెట్టి రవి, ఈమని రమణయ్య సూచించారు. అమ్మనబ్రోలు జడ్పీ పాఠశాల విద్యార్థులతో హెచ్‌ఎం సత్యవతి ఆధ్వర్యంలో శుక్రవారం నేను బడికిపోతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం స్కూళ్లలో శిక్షణ కలిగిన ఉపాధ్యాయులతో మంచి విద్యా బోధన అందిస్తామని, బడిఈడు పిల్లలు బాల కార్మికులుగా మారకుండా తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం కనపర్తి బస్టాండ్ కూడలిలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండపిలో ర్యాలీ

కొండపి: బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలన్న నినాదంతో అధికారులు కొండపిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగమణి, తహసీల్దార్ బి.కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్ట్ సీడీపీవో మాధవీలతల ఆధ్వర్యంలో మండల కార్యాలయాలు నుంచి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో భోజనాన్ని అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కె.సురేఖ, పి.రామారావు, ఎంపీడీవో ఏవో ఎల్. బ్రహ్మయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విక్టోరియారాణి, గ్రామ సచివాలయాల ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభాసుపాలవుతున్న అంటకాగిన అధికారులు

• టీడీపీ నేతల చుట్టూ ప్రదక్షిణలు

దర్శి, జూన్ 21: దర్శి నియోజకవర్గంలో ఇంతకాలం వైసీపీతో అంటకాగిన అధికారులు అభాసుపాలవుతున్నారు. ఇక్కడ పనిచేసే అవకాశం లేకపోవటంతో ఇతర ప్రాంతాల్లో ప్రయత్నాలు ఆరంభించారు. ఇతర నియోజకవర్గాల్లోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా దర్శిలో కొంతమంది అధికారులు వ్యవహరించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వైసీపీకి ఊడిగం చేసిన అధికారులు ఎక్కడకు వెళ్లినా టీడీపీ ప్రజాప్రతినిధులు కుదరదని చెబుతుండటంతో సతమతమవుతున్నారు. ప్రధానంగా పోలీసుశాఖకు చెందిన పలువురు అధికారులు ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. టీడీపీ వర్గీయులపై దాడులు చేసినా పట్టించుకోలేదు. టీడీపీ కూటమి అభ్యర్థి న్యాయం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తే ఆమెపైనే ఎదురు కేసు పెట్టారు. అనేకమంది టీడీపీ కూటమి నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. దీంతో ఇక్కడ పనిచేసిన పోలీసు అధికారులపై చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు టీడీపీ నాయకులు సిద్ధమవుతున్నారు. దీంతో డివిజనల్ స్థాయి అధికారి కొంతమంది టీడీపీ నాయకుల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సర్కిల్ స్థాయి అధికారి ఒక ప్రజాప్రతినిధిని కలవగా కుదరదు పొమ్మని చెప్పిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు ఎస్సైలు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరించారు. వీరి భవిష్యత్తు ఏమిటన్నది త్వరలో తేలనున్నది. అలాగే, రెవెన్యూశాఖలో కొంతమంది వైసీపీకి తొత్తులుగా వ్యవహరించారు. కొందరు వీఆర్వోలు ఏకంగా ప్రచారం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో కొందరు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వైసీపీకి అనుకూలంగా కొనుగోలు చేయించారు. దీంతో అన్ని శాఖల్లో ప్రక్షాళన చేయాలని దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తున్నారు. ఇక్కడ పనిచేసిన అధికారులను జిల్లాలో ఎవరూ తీసుకోవటానికి ఇష్టపడకపోవటంతో ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు. జిల్లాలోని టీడీపీ నాయకులను, ప్రజాప్రతినిధులను దర్శిలో పనిచేసిన అధికారులు కలుస్తున్న విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రజలు వారి తీరుపై చర్చించుకుంటున్నారు.

అవీ..ఇవీ..

పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులకు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సామాజిక సేవా రంగంలో 2024 సంవత్సరానికి విశిష్ట సేవలు అందించిన వారు తమ వివరాలను పద్మ అవార్డ్సు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఆ దరఖాస్తును, ఇతర వివరాలను ముఖ్య కార్యనిర్వహణాధికారి, సెట్ప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ, ఒంగోలు కార్యాలయంలో జూలై 5వ తేదీలోపు ధృవపత్రాలతో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9182891095 సెల్ నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: గత 15 రోజులుగా నిలిచిపోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శుక్రవారం ఒంగోలులో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అర్జునరావును కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి జిల్లా అంతటా ఉపాధి హామీ పనులు ఆగిపోయాయని, వ్యవసాయ పనులు పూర్తిగా లేని సమయంలో పేదలు ఉపాధి పనులపైనే ఆధారపడతారన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం క్షేత్రస్థాయిలో అధికారుల బదిలీలు, ఇతర కారణాల చేత ఉపాధి పనులు నిలిచిపోయాయని చెప్పారు. అదేవిధంగా గత ఆరు వారాలుగా చేసిన పనికి వేతనాలు విడుదల కాలేదని కూడా తెలిపారు. అనంతరం పీడీ మాట్లాడుతూ సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నెలాఖరు లోపు బకాయిలు విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు అయన పేర్కొన్నారు.

అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై నిఘా

మద్దిపాడు, జూన్ 21: మండలంలోని ఏ గ్రామంలోనైనా అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తూ కన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మద్దిపాడు ఎస్ఐ మహేష్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీసు నిఘా పెంచామని, ఎవరిపైన అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మద్దిపాడు, జూన్ 21: గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రం సమీపంలోని బూరేపల్లి కాలనీ వద్ద శుక్రవారం మోటార్‌సైకిల్ అదుపు తప్పి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పర్చూరు గ్రామానికి చెందిన కె.ప్రసన్నకుమార్, అంజలీదేవి అద్దంకిలోని శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్‌ను అధిగమించబోయి అదుపుతప్పి మోటార్‌సైకిల్‌పై నుంచి కిందపడ్డారు. ఈ సంఘటనలో వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మేదరమెట్లలోని ప్రయివేటు వైద్యశాలకు తరలించారు.

గరుడవాహనంపై వేంకటేశ్వరుడు

మద్దిపాడు, జూన్ 21: మద్దిపాడులోని శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారికి వైభవంగా గరుడవాహన సేవ నిర్వహించారు. పడమిటిపాలెం చౌదరిసంఘం, యాదవ సంఘం నేతృత్వంలో మోహిని అవతారంలో స్వామివారు గరుడవాహనంపై కొలువుదీరారు. మేళతాళాల మధ్య ఊరేగింపు జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు గోపయ్య, మారుతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ఈవో అంజిరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నందిపాడులోని కాశీవిశ్వేశ్వర స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు రాజు పంతులు ఆధ్వర్యంలో స్వామి వారికి రుద్రాభిషేకం, కుంకుమార్చన జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ



బ్యాగ్‌ను అందజేస్తున్న సర్పంచ్ రవిబాబు

చీమకుర్తి, జూన్21 : మువ్వా వారిపాలెం ప్రాథమికపాఠశాల(హెచ్‌డబ్ల్యూ)లో విద్యార్థులకు శుక్రవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. దాత అప్పనబోయిన శ్రీనివాసరావు సమకూర్చిన రాతపుస్తకాలు, పెన్నులు, అట్టలు తదితర సామగ్రిని సర్పంచ్ రవిబాబు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మాదాల హనుమంతరావు, ముప్పరాజు వెంకట్రావు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

సంతనూతలపాడు, జూన్ 21: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు ఆర్యవైశ్యకళ్యాణమండపంలో ఈనెల 23న ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం జరుగుతుందని వాసవీక్లబ్ అధ్యక్షులు వీవీ.శేషారావు, జిల్లా ప్రతినిధులు వీఎన్.ప్రసాదరావు, జీఎల్.ప్రసాదరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేగా బీఎన్ ప్రమాణస్వీకారంపై హర్షం




హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, జూన్ 21: సంతనూతలపాడు ఎమ్మెల్యేగా బీఎన్.విజయ్‌కుమార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయటం పట్ల టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉప్పుగుండూరులోని అంబేడ్కర్ కాలనీలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు తెలగతోటి జాన్సన్ ఆధ్వర్యంలో స్వీట్లు, పండ్లు పంచారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాబురావు, వసంతరావు, సింగరయ్య గుణ, బాలయ్య, రాజేష్, శ్రీను, ఆశీర్వాదం పాల్గొన్నారు.

టైలరింగ్, కంప్యూటర్ కోర్సులకు ఉచిత శిక్షణ

కొండపి, జూలై 21 : కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని స్కిల్‌హబ్ సెంటర్‌లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు, స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ ఎం. గోపీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, పాస్ లేక ఫెయిల్ లేదా ఆపైన చదివిన వారికి ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోపు కొండపిలోని జీజేసీలోని స్కిల్‌హబ్ సెంటర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

నీట్ పరీక్షల అవకతవకలపై విచారణ చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, నాయకులు

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షల్లో పెద్ద ఎత్తున జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని సాయిబాబా గుడి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సీహెచ్.వినోద్ మాట్లాడుతూ నీట్ పరీక్షపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుందన్నారు. చివరికి సుప్రీంకోర్టు కేంద్రానికి నీట్‌ను నిర్వహించిన ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు కదలికవచ్చిందని, దీనిపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బండి వీరాస్వామి, ఆనంద్, అఖిల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

సంతనూతలపాడు, జూన్ 21: బడిబయట ఉన్న 6-14 సంవత్సరాల పిల్లలను గుర్తించి సమీపంలోని పాఠశాలల్లో చేర్పించాలని డిప్యూటీ డీఈవో అనితారోజ్ రాణి తెలిపారు. శుక్రవారం సంతనూతలపాడు మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలుశాఖల ఉద్యోగులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, జడ్పీటీసీ డి.రమణమ్మ, తస్నీరు శ్రీనివాసరావు, ఎం.శ్రీను, టి.శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.


హృదయపూర్వక శుభాకాంక్షలు
మాటతప్పని మనస్తత్వం, రాజనీతిజ్ఞుడు, మంచిమనసున్న నేత,
ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
2వ సారి ఒంగోలు శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి
నేడు ఒంగోలు నగరానికి విచ్చేయుచున్న మా యంగ్ అండ్ డైనమిక్ లీడర్
మా ప్రియతమ నాయకులు శ్రీ దామచర్ల జనార్థన్‌రావు గారికి
స్వాగతం.. సుస్వాగతం...
పోలవరపు వెంకట్రామయ్య
రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి
క్లస్టర్ 1 ఇన్‌చార్జి
నలమోతు బాలగంగాధర్
ఒంగోలు మండల టీడీపీ అధ్యక్షులు
గుండపనేని శ్రీనివాసులు
ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ అధ్యక్షులు
యరజర్ల
మక్కెన శ్రీనివాసరావు
ఒంగోలు నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు
శ్రీ దామచర్ల జనార్థన్‌రావు గారు
శాసనసభ్యులు, ఒంగోలు
ముప్పవరపు శ్రీనివాసరావు
క్లస్టర్-1 ఒంగోలు యూనిట్ ఇన్‌చార్జి
పోలవరపు శ్రీనివాసరావు
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కరవది
పోలవరపు సుధీర్‌బాబు
గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కరవది
ఒంగోలు మండల
తెలుగుదేశం పార్టీ


హార్థిక శుభాకాంక్షలు
జనహితమే తన అభిమతం... నిస్వార్థ సేవకు నిలువెత్తురూపం...
ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధే తనలక్ష్యం, మంచి మనిషి, మా ప్రియతమ నాయకులు
శ్రీ దామచర్ల జనార్థన్‌రావు గారు
ఒంగోలు శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి నేడు ఒంగోలు నగరానికి విచ్చేయుచున్న
శుభతరుణంలో వారికివే మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలుపుతూ...
దాచర్ల వెంకటరమణయ్య
7వ డివిజన్
కార్పొరేటర్
గుట్లపల్లి మస్తానమ్మ
46వ డివిజన్
కార్పొరేటర్
చెన్నుపాటి వేణుగోపాలరావు
శ్రీ కృష్ణ ట్రావెల్స్,ఒంగోలు
37వ డివిజన్ కార్పొరేటర్
సంద్రపాటి వడ్స్‌వర్త్
8వ డివిజన్
కార్పొరేటర్
అంబూరి శ్రీనివాస్
12వ డివిజన్
కార్పొరేటర్
బెంగుళూరి నరసయ్య
10వ డివిజన్
కార్పొరేటర్
శ్రీ దామచర్ల జనార్థన్‌రావు గారు
శాసనసభ్యులు, ఒంగోలు
తిప్పరమల్లి రవితేజ(కిట్టు)
26వ డివిజన్
కార్పొరేటర్
మలగా రమేష్
38వ డివిజన్
కార్పొరేటర్,
జనసేన ఒంగోలు నగర అధ్యక్షులు
వేమూరి మాల్యాద్రి - భవాని
48వ డివిజన్
కార్పొరేటర్
వేమూరి అశ్వని
47వ డివిజన్
కార్పొరేటర్
షేక్ నూర్జహాన్
4వ డివిజన్
కార్పొరేటర్
శ్రీరాం నాగభూషణం
16వ డివిజన్
కార్పొరేటర్


నిరుపయోగంగా ఉన్న పంపుహౌస్

కాశీపురం ఎత్తిపోతలపై రైతుల ఆశలు

- దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న పథకం
- వినియోగంలోకి వస్తే 625 ఎకరాలకు మేలు
- పట్టించుకోని గత ప్రభుత్వం

పొదిలి, జూన్ 21 : కాశీపురం ఎత్తిపోతల పథకం వినియోగంలోకైనా వస్తే 625 ఎకరాల్లో పంటలు పండించుకునేందుకు ఉపయోగంగా ఉంటుందని కాశీపురం, గొల్లపల్లి, పాములపాడు గ్రామాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. మూడు గ్రామాల్లో 625 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈగలపాడు వద్ద మూసినదిపై ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. కాని వినియోగంలోకి లేదు. దీంతో పథకం కోసం రూ.3 నిధులు నిరుపయోగమయ్యాయి.

రూ. 20 లక్షల అంచనాతో మొదలు

ఈ పథకాన్ని రూ.20 లక్షల అంచనాతో 1988- 1989 సంవత్సరంలో మొదలు పెట్టారు. అయితే పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తేవడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలోనూ పథకానికి మరమ్మతుల పేరుతో నిధులు వెచ్చించారు. అయితే ఆ ప్రాజెక్టును మాత్రంను వినియోగం లోనికి తేలేదు. ఇప్పటి వరకు గత పాలకు ఈ ప్రాజెక్టుపై రూ.3 కోట్లు వెచ్చించినట్లు చూపి నిధులు మాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ పథకం ఆశయం మంచిదే అయినా, అటు అధికారులు, ఇటు నాయకులలో చిత్తశుద్ధి లేకుండా పోయింది. పథకం పరిధిలో ఇప్పుడు ప్రధానంగా మోటార్లు స్థితి చూడాల్సి ఉంది. వినియోగంలో లేకపోవడంతో ప్రస్తుతం అవి ఏమేరకు పని చేస్తున్నాయో చూడాలి. ఇక ముసి నదిలో నీరు అందుబాటులో ఉండేలా చెక్ డ్యాం నిర్మించాలి. తద్వారా ఇక్కడ నీరు నిల్వ ఉండి, పంటలకు సమృద్ధిగా నీరందుతుంది. దీంతో పాటు పొలాలలో పంట కాలువలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ సమస్యలు పరిష్కరిస్తే రైతులకు సక్రమంగా నీరు అందుతుంది. ముందుగా మోటార్లు సరిచూసుకొని పంటకాలువలు ఏర్పాటు చేసినా ఇక్కడ నీరు అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే పంప్ హౌస్ నుంచి కిలోమీటరు మేర పైపులైన్లు ఏర్పాటు చేశారు. అయా పైపులైన్‌లు వినియోగంలోకి తెస్తే రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు


బావిలో ఏర్పాటు చేసిన మోటార్లు

ఈ పథకాన్ని వినియోగంలోకి తీసుకొస్తే నీరు నిల్వ ఉండి ఈ ప్రాంతం కొంత భాగం సస్యశ్యామలం అవుతుంది.

బీసీ హాస్టల్ ఏర్పాటుకు వినతి

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 21: మార్కాపురంలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్రకుమార్ శుక్రవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం ఇచ్చారు. బీసీ హాస్టల్ లేని కారణంగా బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. హాస్టల్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రవిచంద్రకుమార్ కోరారు.

శాసనసభలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం

గిద్దలూరు టౌన్, జూన్ 21 : టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెంస్పీకర్ బుచ్చయ్యచౌదరి ముత్తుముల అశోక్‌రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించగా అనంతరం ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, తదితరులను కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో పాటు వారు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని అభినందించారు. అనంతరం శాసనసభ ఆవరణలో గిద్దలూరు ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు పూలమాలలు వేసి శాలువలతో సన్మానించారు. వీరిలో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, ఎంపీటీసీ సభ్యులు గర్రె శ్రీనాథ్, రాచర్ల మండల అధ్యక్షులు కటికె యోగానంద్, టీడీపీ నాయకులు మేడం భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బొమ్మరిల్లు శేఖర్, కడియం శేషగిరి, బైలడుగు బాలయ్య, రామకృష్ణ, శేఖర్, పఠాన్ సనావుల్లాఖాన్ తదిత రులు ఉన్నారు.


అసెంబ్లీ ఆవరణలో అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

బాణసంచా కాల్చి సంబరాలు

కొమరోలు : అసెంబ్లీలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా కొమరోలులోని ఆంజనేయస్వామి గుడి కూడలిలో నాయకులు, కార్యాకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు తుమ్మలపెంట వెంకటరమణ మాట్లాడుతూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబారపు సుబ్రహ్మణ్యం, లాయర్ విజయ్‌కుమార్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, షేక్‌సుభాని, వార్డుసభ్యుడు భాష, శ్రీను పాల్గొన్నారు.


స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు

టీడీపీ శ్రేణుల సంబరాలు

గిద్దలూరు టౌన్ : రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతోపాటు గిద్దలూరులో ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం సాధించి అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు గిద్దలూరులో సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆప్రాంతంలో పార్టీ జెండాను ఆవి ష్కరించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలు విముక్తి కలిగిం చారని వారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయ కత్వంలో గిద్దలూరులో ముత్తుముల అశోక్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి బాటలో నడుస్తుందన్నా రు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లొక్కు రమేష్, బిల్లా రమేష్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, టీడీపీ నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, కిశోర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

కందుల నారాయణరెడ్డి అనే నేను..!

ఎమ్మెల్యేగా రెండోసారి ప్రమాణస్వీకారం

మార్కాపురం, జూన్ 21: 'కందుల నారాయణ రెడ్డి అనే నేను...' అంటూ మార్కాపురం శాసన సభ్యునిగా నారాయణరెడ్డి శుక్రవారం అమరావతి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆయనతో నిబంధనల మేరకు ప్రమాణస్వీకారం చేయించారు. అసెంబ్లీ కార్యదర్శి రిజిస్టర్‌లో సంత కాలు తీసుకున్నారు. టీడీపీ నాయకులు, కార్య కర్తలు, కందుల అభిమానులు భారీ సంఖ్యలో అమరావతి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి మార్కాపురం శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రస్తు తం విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రెండవసారి ఎమ్మెల్యేగా తిరిగి శాసనసభ్యునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు తొలుత కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌ల ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కార మే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. నియో జకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా, వెలి గొండ ప్రాజెక్టుకు నీటి విడుద లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వను న్నట్లు తెలిపారు.




కేకు కట్ చేస్తున్న తెలుగు యువత, నారాయణరెడ్డి ప్రమాణస్వీకారం (ఫైల్)

అంబరాన్నంటిన సంబరాలు

మార్కాపురం : మార్కాపురం శాసన సభ్యునిగా కందుల నారా యణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో తెలుగు యువత ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. స్థానిక జవహర్‌కాలనీలోని టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డి, పోల్‌మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ రోహిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం మతాబులు కాల్చారు. పట్టణంలోని ప్రధాన వీధులలో భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మార్కాపురం వస్తున్న సందర్భంగా భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు.


సెక్రటరీకి వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

నిధుల గోల్‌మాల్ లెక్క చెప్పాల్సిందే

తర్లుపాడు, జూన్ 21: 'తర్లుపాడు పంచాయతీకి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు అడిగితే కేసులు పెడతావా' అంటూ పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్లుపాడు పంచాయతీలో 8 నెలల నుంచి రూ.25లక్షల నిధులు డ్రా చేయడంపై టీడీపీ కార్యకర్త వెంకటేశ్వర్లు, మరింకొంత మంది గురువారం సమాచారం అడిగారు. అయితే సదరు కార్యదర్శి అచ్యుతరావు సమాచారం ఇవ్వకపోగా, తనను బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో టీడీపీ యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యదర్శిని కార్యకర్తలు చుట్టుముట్టారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ... పంచాయతీలో నిధుల అక్రమాల గురించి పలు ప్రశ్నలు అడిగారు. మూడేళ్ల నుంచి తర్లుపాడు పంచాయతీకి విడుదలైన నిధుల్లో అవకతవకలు జరిగాయన్నారు. పంచాయతీ కార్యదర్శి వైసీపీ నాయకులకు తొత్తులుగా మారి నిధులు డ్రా చేసినట్లు దీన్ని బట్టే తేటతెల్లమవుతుందన్నారు. గత ఎనిమిది నెలలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా నిధులు ఎలా మార్చావని కార్యదర్శిని ప్రశ్నించాడు. దీంతో ఖంగుతున్న అచ్యుత్‌రావు ఏమి మాట్లాడలేక మౌనంగా ఉండిపోయాడు. మూడేళ్ల నుంచి తర్లుపాడు పంచాయతీకి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలను ఎం-బుక్‌తో సహా బిల్లుల వివరాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని టీడీపీ నాయకులు అర్జీ ఇచ్చారు. ఈ అవకతవకలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

అవీ..ఇవీ..

బడి బయట పిల్లలను బడులలో చేర్పించాలి

- 'బడికి పోతా' పై అధికారులతో సబ్‌కలెక్టర్ సమావేశం

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 21: పాఠశాలలకు వెళ్లకుండా బాల కార్మికులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నేడు బడికి పోతా కార్యక్రమంపై సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. 6-14 ఏళ్ల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ప్రభుత్వం అందించే పథకాలను అందుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్, ఎంపీడీఓ చందన, తహశీల్దార్ రవికుమార్, ఎంఈఓలు రామ్‌దాస్ నాయక్, శ్రీనివాసులు, బీసీడబ్ల్యూఓ జబ్బార్, ఏఎస్‌డబ్ల్యూఓ అరుణకుమారి, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలి

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 21: నూతన విద్యా సంవత్సరం ప్రణాళికాబద్ధంగా పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి యాజమాన్యాలు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలు నడపాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్, డీసీఈబీ సెక్రటరీ వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్‌రెడ్డి, డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్‌వో మృతి

త్రిపురాంతకం, జూన్ 21: గుండెపోటుతో వీఆర్‌వో మృతి చెందిన ఘటన మండలంలోని ముడివేములలో శుక్రవారం చోటుచేసుకొంది. ముడివేముల వీఆర్‌వోగా పనిచేస్తున్న బొర్రా తిరుమలయ్య(57) గ్రామంలో విధులు నిర్వహిస్తూ కార్యాలయ పనిమీద త్రిపురాంతకంలోని తహసీల్దారు కార్యాలయానికి బైకుపై బయలుదేరాడు. గ్రామం దాటగానే గుండెపోటుకు గురై బైకు పైనుంచి పడిపోయాడు. గమనించిన స్థానికులు తహసీల్దారుకు సమాచారం అందించి, త్రిపురాంతకంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కాగా అప్పటికే తిరుమలయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తహసీల్దారు రామకృష్ణ ప్రసాద్, డీటీ భ్రమరాంబ, ఆర్ఐ ముకుందహరి, పలువురు వీఆర్వోలు తిరుమలయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతదేహాన్ని తిరుమలయ్య స్వగ్రామం కొమరోలు మండలం రెడ్డిచర్ల తరలించారు.

పండుగలా ఏరువాక

ఎర్రగొండపాలెం, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ఏరువాక మహోత్సవాన్ని రైతుల పండుగలా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ కోరారు. ఎర్రగొండపాలెం మండలం గోళ్లవీడపి గ్రామంలో రైతులతో అరకలు కట్టించి పొలాల్లో శుక్రవారం ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, నాయకులు డి.శ్రీనివాస్, జి.గుర్నాధం, బాణాల రామయ్య పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు టౌన్, జూన్ 21 : పట్టణంలోని విత్తనాలు విక్రయిస్తున్న పలు దుకాణాలను వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో ప్రిన్సిపుల్ సర్టిఫికేట్లు లేకపోవడంతో విత్తనాల విక్రయాలను నిలిపివేశారు. కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ.వెంకటరమణ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలోని శ్రీకృష్ణ ట్రేడర్స్, మణికంఠ రైతు డిపో, చీతిరాల నాగేశ్వరరావు దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ ప్రిన్సిపుల్ సర్టిఫికేట్స్ లేనందున విత్తనాల విక్రయాలను నిలిపివేయాలన్నారు. స్టాక్ రిజిష్టర్లు, బిల్‌బుక్‌లు, రసీదులు పరిశీలించారు. రైతులకు విత్తనాలను విక్రయించే సమయంలో తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్ వచ్చినపుడు సంబంధిత వ్యవసాయాధికారులకు సూచించాలన్నారు. శ్రీకృష్ణ ట్రేడర్స్ నందు రూ.18910 మణికంఠ రైతు డిపో నందు రూ.2.31లక్షలు, చీతిరాల షాపు నందు రూ.1.32 లక్షలు విత్తనాల సరుకు అమ్మకాలను నిలిపివేసినట్లు ఏవో తెలిపారు.

కనకదుర్గమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గిద్దలూరు టౌన్, జూన్ 21 : ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులతో శుక్ర వారం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.


పూజలు చేస్తున్న అశోక్‌రెడ్డి దంపతులు

వైభవంగా గంగమ్మ తిరునాళ్ల

- ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం

కంభం, జూన్ 21 : కంభం మండలం యర్రబాలెం గ్రామంలో 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీగుంటిగంగమ్మ తిరునాళ్ల వైభవంగా భక్తుల కోలాహలం మధ్య ప్రారంభమైంది. 21న ఉదయం 8.30 గంటలకు గణపతి పూజ, పంచామృతాభిషేకం, 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం, సాయంత్రం 6 నుండి 10 గంటల వరకు కులుకు భజన, 22న ఉదయం 6గంటలకు గ్రామోత్సవం, నిత్యషోడాపచార పూజా కార్యక్రమం, సాయంత్రం 6గంటలకు కోలాటం, రాత్రి 9గంటలకు చెంచులక్ష్మి నాటకం, 23న ఉదయం 6గంటల నుంచి బోనాల ఉత్సవం, అన్నదానం, రాత్రి పాటకచేరి ఉంటుందన్నారు.శుక్రవారం రాష్ట్రస్థాయి ఎడ్లబలప్రదర్శన పోటీలను రాష్ట్ర టీడీపీ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతలకు వరుసగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేలు ఇస్తున్నట్లు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


మార్కాపురంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 21: నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక మానసిక రుగ్మతలకు దూరం కావచ్చని, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, వాసవీ పాఠశాల ప్రిన్సిపాల్ కె.రంగయ్య అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో శుక్రవారం యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ.. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. స్థానిక సాయి బాలాజీ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం కరస్పాండెంట్ ప్రకాశరావు, ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగా శిక్షకులు రామకృష్ణ యోగాపై అవగాహన కల్పించి యోగాసనాలు వేయించారు.

పొదిలి : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఆవశ్యకతను వివరిస్తూ, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక దర్శిరోడ్డులోని గోశాలలో యోగా గురువులను పలువురు ఘనంగా సన్మానించారు. అదే విధంగా స్థానిక పెద్దబస్టాండ్ కూడలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆసనాలు వేయించారు.

బేస్తవారపేట : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బేస్తవారపేట పట్టణంలోని బీసీ హాస్టల్‌లో శుక్రవారం విద్యార్థులతో యోగా నిర్వహించారు. విశ్రాంత ఎంఈవో సీ.హెచ్.మాధవకృష్ణారావు ఆధ్వర్యంలో బీసీ వసతిగృహం విద్యార్థులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగా చేయాలని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

గిద్దలూరు : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని వివి ధ పాఠశాలల్లో విద్యార్థులతో ఉపాధ్యాయు లు సామూహికంగా యోగాసనాలు వేయించారు. స్ప్రింగ్‌బోర్డు పాఠశాలలో యోగా దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జేవీ. నారాయణ, బీజేపీ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, నరాల శ్రీనివాసరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. సూర్య పబ్లిక్ స్కూలులో జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ వి.నరసింహశర్మ, పాఠశాల కరస్పాండెంట్ డీజీ.బ్రహ్మ నందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గిద్దలూరు రామకృష్ణ ధ్యానమందిరంలో జరిగిన యోగా కార్యక్రమం లో బీజేపీ నాయకులు, ధ్యానమందిరం ప్రతినిధులు పాల్గొన్నారు. ముండ్లపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో యోగా శిక్షకురాలు రమాదేవి విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. అలాగే కుసుమ హరనాథ మందిరంలో సత్యసాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పాఠశాల ల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహికంగా యోగాసనాలు వేయించారు.

విద్యతో పాటు యోగాను అలవర్చుకోవాలి

పెద్దదోర్నాల : విద్యతో పాటు విద్యార్థులు యోగాను అభ్యసించాలని, ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ నారాయణ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు సూక్ష్మ వ్యాయామం, ప్రాణాయామం, ధ్యానం, యోగాసనాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మస్తాన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే యోగా ను అలవాటుగా చేసుకుంటే మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం పాఠశాలకు చెందిన జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలో రాణించిన యోగా క్రీడాకారులు వీరాంజనేయులు, మహేశ్, శ్రీను, కృష్ణవేణిబాయి, అల్లూరయ్య, రాబిన్ థెరిస్సాలను అభినం దించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎస్ గండివీరారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జునరెడ్డి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో

స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. సూపరిండెంటు నాగమహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన యోగా కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది యోగా నిర్వహించారు. నాగమహేశ్వరి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులను నివారించ వచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంజీవ్, లావణ్య, కళాసంధ్య, హెడ్‌నర్సు ఎలిజబెత్ ఆరోగ్యమిత్ర చంద్రశేఖర్ పాల్గొన్నారు.





ఉగ్రనరసింహారెడ్డి అనే నేను..!

» శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం

» పలుచోట్ల శ్రేణుల సంబరాలు

కనిగిరి, జూన్ 21: ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అనే నేనూ.. అంటూ శుక్రవారం అసెంబ్లీలో శాసనసభ్యుడిగా శుక్రవారం ప్రమాణం చేశారు. డాక్టర్ ఉగ్ర ప్రమాణ స్వీకారం సందర్భంగా శుక్రవారం కనిగిరిలో ఎన్టీయార్ అభిమానులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కనిగిరి పట్టణంలో బాణ సంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

కనిగిరి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డికి శుభాకాంక్షలు చెప్తూ కనిగిరి ప్రాంతంలో శుక్రవారం సంబరాలు మిన్నంటాయి. ఎన్టీయార్ అభిమానసంఘం ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ రోడ్డులో టీడీపీ సీనియర్ నాయకుడు వీవీఆర్ మనోహర రావు(చిరంజీవి) కేకు కట్ చేశారు. టీడీపీ నాయకుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎన్టీయార్ అభిమాన సంఘం నాయకులు యస్థానిబాషా(పులి), తాతపూడి ఐజక్, తాతపూడి బ్రాక్, ఉంగరాలబాషా, బడేబాయి, నన్నేబాయి, నజిముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, ఐవీ నారాయణ, జేవీవీ గయాజ్, కేవీఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు ఫిరోజ్, అహ్మద్, పెన్నా చిననాగయ్యయాదవ్, ఎల్‌వీఆర్, శ్యామల చినవెంకటేశ్వర్లు, తిరుపాలు, పీర్లమస్తాన్‌వలి, రాచగుండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు మండలంలోని టీడీపీ కార్యాలయం ఆపార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. కేకు కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రెడ్డెం తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పరిశపోగు కృపారావు, కావేటి వెంకటనారాయణ, తాతపూడి స్టాలిన్ (బుజ్జి), బలసాని కోటయ్య, పెంచికల రామకృష్ణ, మాలపాటి తిరుపతిరెడ్డి, బుర్రి గురవయ్య, నాసర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి శ్రేణుల సంబరాలు

పామూరు, జూన్ 21: శాసనసభలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా స్థానిక మమ్మిడాడీ సెంటర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు బాణ సంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మిఠాయిలు పంపిణీచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటిహరిబాబు, గుత్తి రాజ, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య, జనసేన నాయకులు వై రహీముల్లా, వెంగళశెట్టి బాబురావు, దరిశి ఏడుకొండలు, షేక్ సందానిబాషా, గోస్టు సునీల్, గుత్తి మహి, రత్నం, యు.చరణ్, పగడాల మాలి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద హర్షం వ్యక్తం చేసినవారిలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ ఖాజా రహంతుల్లా, తదితరులు ఉన్నారు.



శాసనసభలో ఆశీనులైన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి





కనిగిరిలో ఎన్టీయార్ అభిమాన సంఘం అధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న శ్రేణులు, బాణసంచాకాల్చి సంబరాలు చేసుకుంటున్న కూటమి టీడీపీ నేతలు



పామూరులో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న కూటమి శ్రేణులు

బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

పీసీపల్లి, జూన్ 21: బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలని ఎంపీడీవో వెంకట సుబ్బారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ సిబ్బందితో నేను బడికి పోతా కార్యక్రమంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ విభాగాలలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు నేను బడికి పోతా కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడంతో పాటు బడి ఈడు కలిగిన చిన్నారులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పద్మావతి, ఎంఈవో ఆర్.శ్రీనివాసులు, ఏపీఎం సత్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో..

ముండ్లమూరు, జూన్ 21: బడి ఈడు వయస్సు ఉన్న చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తహసీల్దార్ జె.మధుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను జూలై 12లోగా గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. . పిల్లలు ఉండాల్సింది పనిలో కాదని, బడిలో అని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. సమావేశంలో ఎంఈవోలు కె.వెంకటేశ్వర్లు, ఎన్.సుబ్బారావు, ఈవోఆర్‌డీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో..

తాళ్లూరు, జూన్ 21 : బడి వయస్సుగల పిల్లలందరూ పాఠశాలల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని ఎంఈవో జి.సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశం హాలులో నేను బడికిపోతా కార్యక్రమంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలో బడి బయటున్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.

సమావేశంలో ఎంపీడీవో కె.యుగకీర్తి, ఎంఈవో-2 ఎల్.సుధాకర్‌రావు, సీడీపీవో సీహెచ్ భారతి, కాంప్లెక్స్ హెచ్ఎం శేషగిరిరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.సుజిత, హెచ్ఎం సల్మా, తదితరులు పాల్గొన్నారు.



కాశిరెడ్డి కాలనీలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రక్తహీనతపై అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి, జూన్ 21: రక్తహీనతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ పీహెచ్‌సీ డాక్టర్ ప్రియార్షనంద అన్నారు. ఎనిమియా(రక్తహీనత) వ్యాధిపై పట్టణ సమీపంలోని కాశిరెడ్డి కాలనీలో శుక్రవారం పర్యటించారు. రక్తహీనత వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కాలనీలో పరీక్షలు నిర్వహించారు. ఎనీమియా వ్యాధితో రక్తకణాలు తగ్గటంతోపాటు, కళ్ళు పసుపురంగులోకి మారటం, తీవ్రమైన కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. కొండ ప్రాంతాల్లో నివసించే వారికి ఎక్కువగా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. పోషకాహార లోపం ఉన్నవారికి ఈవ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు తీసుకుని ఆరోగ్య సూత్రాలు పాటిస్తే రక్తహీనత లోపం ఉండదన్నారు. కార్యక్రమంలో సచివాలయ, ఆశా, ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

దొనకొండ, జూన్ 21: దొనకొండ రైల్వేస్టేషన్ ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. దాదాపు 55 సంవత్సరాల వయస్సు కల్గిన గుర్తు తెలియని వ్యక్తి ఆరోగ్యం క్షీణించి నడవలేని పరిస్థితుల్లో రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉండేవాడు. శుక్రవారం ఉదయం నుంచి సదరు వ్యక్తి అపస్మారకస్థితిలో పడిఉండటంతో పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు పరిశీలించి మృతిచెందినట్లు గుర్తించి ఆ వ్యక్తికి సంబంధించి ఆచూకీ తెలియకపోవటంతో మృతదేహాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

వెలిగండ్ల, జూన్ 21: సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి ఏశైలజ రాణి, వెంకటశేషమ్మ అన్నారు. శుక్రవారం వెలిగండ్ల వ్యవసాయ కేంద్రంలో రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. వెలిగండ్ల వ్యవసాయ కార్యాలయంలో 50శాతం రాయితీ పై పచ్చిరొట్టి విత్తనాలు ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయధికారి రంగాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కరదీపిక పుస్తకాలు పంపిణీ.. సీఎస్‌పురం(పామూరు), జూన్ 21: యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో కె.రాధ అన్నారు. శుక్రవారం సీఎస్‌పురంలోని రైతుభరోసా కేంద్రం - 2లో జరిగిన శిక్షణలో మాట్లాడారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే ప్రధాన పంటలు, వాటి సాగులో సమస్యలు గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయాధికారిణి ఏ. శైలజరాణి మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, వాటి ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. ఈసందర్భంగా కరదీపిక పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి వెంకటశేషమ్మ, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రవాణాశాఖమంత్రిని కలిసిన తెలుగుయువత నేతలు

తాళ్లూరు, జూన్ 21: రాష్ట్ర రవాణాశాణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.రాంప్రసాద్‌రెడ్డిని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు ఆధ్వర్యంలో తాళ్లూరు మండల తెలుగు తమ్ముళ్లు శుక్రవారం కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు యువత నేత శ్రీరామ్ చినబాబు, బెల్లంకొండవారిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు పుట్టా నరసింహారావు, టీడీపీ నాయకులు నారిపెద్ది కళ్యాణ్, గుర్రం బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌కు మైకసెట్ బహూకరణ

ముండ్లమూరు, జూన్ 21: ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలకు రూ 11వేలు విలువ చేసే మైక్ సెట్‌ను మండలంలోని నాయుడుపాలెంకు చెందిన ఎడ్లపల్లి ప్రసాద్ శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరావుకు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను అభినందించారు. దాతలు సహకరిస్తే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయనటానికి ప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు అన్నారు.

అభాసుపాలవుతున్న అంటకాగిన అధికారులు

» దర్శిలో కొనసాగే అవకాశం లేక ఇతరచోట్ల ప్రయత్నాలు

» టీడీపీ నేతల చుట్టూ ప్రదక్షిణలు

» సానుకూల స్పందనలేక ఆందోళన

దర్శి, జూన్ 21: దర్శి నియోజకవర్గంలో ఇంతకాలం వైసీపీతో అంటకాగిన అధికారులు అభాసుపాలవుతున్నారు. ఇక్కడ పనిచేసే అవకాశం లేకపోవటంతో ఇతర ప్రాంతాల్లో ప్రయత్నాలు ఆరంభించారు. ఇతర నియోజకవర్గాల్లోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా దర్శిలో కొంతమంది అధికారులు వ్యవహరించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వైసీపీకి ఊడిగం చేసిన అధికారులు ఎక్కడకు వెళ్లినా టీడీపీ ప్రజాప్రతినిధులు కుదరదని చెబుతుండటంతో ఏమి చేయాలో పాలుపోక సతమతమవుతున్నారు.

ప్రధానంగా పోలీసు శాఖకు చెందిన పలువురు అధి కారులు ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. టీడీపీ వర్గీయులపై దాడులు చేసినా పట్టిం చుకోలేదు. టీడీపీ కూటమి అభ్యర్థి న్యాయం కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తే ఆమెపైనే ఎదురు కేసు పెట్టా రు. అనేకమంది టీడీపీ కూటమి నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. దీంతో ఇక్కడ పనిచేసిన పోలీసు అధికారులపై చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు టీడీపీ నాయకులు సిద్ధమవుతున్నారు. దీంతో ఇక్కడ కొనసాగితే ఇబ్బందులు తప్పవనే ఉద్దేశంతో డివిజనల్ స్థాయి అధికారి కొంతమంది టీడీపీ నాయకుల ద్వారా ఇ తర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచా రం. సర్కిల్ స్థాయి అధికారి ఒక ప్రజాప్రతినిధిని కల వగా కుదరదు పొమ్మనిచెప్పిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు ఎస్సైలు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరించారు. వీరి భవిష్యత్తు ఏమిటన్నది త్వరలో తేలనున్నది.

అలాగే, రెవెన్యూ శాఖలో కొంతమంది అధికారులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించారు. కొందరు వీఆర్వోలు ఏకంగా ప్రచారం చేశారు. మండల పరిషత్ కార్యాల యంలో కొందరు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వైసీపీకి అనుకూలంగా కొనుగోలు చేయించారు. మిగిలిన శాఖల్లో కొందరు అధికారులు కూడా వైసీపీకి తొత్తులుగా వ్యవహరించటంతో అన్నీ శాఖల్లో ప్రక్షాళన చేయాలని దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ అందుకనుగుణంగా అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తల తో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తున్నారు. ఇక్కడ పనిచేసిన అధికారులను జిల్లాలో ఎవ్వరూ తీసుకోవ టానికి ఇష్టపడకపోవటంతో ఇతర మార్గాలను అన్వేషిస్తు న్నారు. జిల్లాలోని టీడీపీ నాయకులను, ప్రజాప్రతినిధుల ను దర్శిలో పనిచేసిన అధికారులు కలుస్తున్న విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రజలు ఆ అధికారులు అనుసరించిన తీరుపట్ల చర్చించుకుంటున్నారు.



హోమం వద్ద పూజలు చేస్తున్న దంపతులు, అర్చకులు

గుంటిగంగలో చండీహోమం

తాళ్లూరు, జూన్ 21: పవిత్ర పుణ్యక్షేత్రమైన గుంటిగంగ ఆలయ సన్నిధిలో దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చండీహోమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పుణ్యదంపతులు చండీహోమ పూజలు జరిపారు. గుంటూరుకు చెందిన అర్చకస్వాములు వంగర శ్రీకాంత్‌శర్మ, నడింపల్లి వాసుదేవశర్మ ఆధ్వర్యంలో చండీ హోమాన్నినిర్వహించారు. విశేషపూజలు, గణపతిపూజలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు చండీ హోమం కార్యక్రమం జరిగింది. హోమంలో పాల్గొన్న మహిళలు, భక్తులు హోమంలో పూజాద్రవ్యాలు వేశారు.



పూజారుల ఆశీర్వాదం పొందుతున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, ఆలయ కమిటీ చైర్మన్ గురుబ్రహ్మం, ఈవో కార్తీక్, ఎస్ఐ విజయ్‌కుమార్

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎస్ఐ విజయ్‌కుమార్, ఆలయ ఈవో పి.కార్తీక్, ఆలయ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, పూజారులు కామేశ్వరశర్మ, ప్రకాశ్‌పంతులు, స్వామి డాక్టర్, మండలంలోని పలుగ్రామాలకు చెందిన భక్తులు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతి

తాళ్లూరు, జూన్ 21: మండలంలోని తూర్పుగంగవరంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. దర్శి మండలం చెరువుకొమ్ముపాలెంకు చెందిన ముత్తుకూరు బ్రహ్మయ్య(40) కొంత కాలంగా మేదరమెట్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన తల్లి తూర్పుగంగవరంలో ఉంటుంది. శుక్రవారం ఉదయం తల్లిని పలకరించి తిరిగి మోటారు సైకిల్‌పై మేదరమెట్లకు తిరిగి బయలుదేరాడు. ఈక్రమంలో గ్రామంలోని జాహ్నవి స్కూల్ వద్దకు వెళ్లగానే రోడ్డుపై పడిన గుంతలను తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బ్రహ్మయ్య మధ్యాహ్నం మృతి చెందాడు. ఒంగోలు పోలీసులు తాళ్లూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు స్థానిక హెచ్‌సీ కోటిరెడ్డి కేసు నమోదు చేశారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు మాతృ వియోగం

» సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, జూన్ 21: మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాతృమూర్తి లక్ష్మమ్మ శుక్రవారం మృతి చెందారు. టంగుటూరు మండలంలోని శివపురం గ్రామంలో ఆమె తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా తల్లి మృతి ఎంతో బాధాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అలాగే, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు సంతాపం తెలిపారు.

దొనకొండ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ జరిగేనా..!

» అర్ధంతరంగా నిలిచిపోయిన అమృత్‌భారత్ పథకం పనులు

» తూతూమంత్రంగా సిమెంట్ రోడ్లతో సరిపెట్టిన వైనం

దొనకొండ, జూన్ 21: రైల్వేస్టేషన్ల అభివృద్ధి నిమిత్తం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్‌భారత్ పథకంలో దొనకొండ రైల్వేస్టేషన్‌లో చేపట్టే అభివృద్ధి పనులు దాదాపు రెండు నెలల క్రితం నిలిచిపోయాయి. రైల్వేస్టేషన్ ముందు కొంతభాగంలో హడావుడిగా సిమెంట్ రోడ్ల పనులు చేపట్టి నిలిపివేయటంతో పనులు పూర్తవుతాయా, ఇంతటితో సరిపెడతారా అనేది ప్రస్తుతం ప్రజల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. కేంద్రప్రభుత్వం చిన్న రైల్వేస్టేషన్లను సైతం మహానగరాల్లోని రైల్వేస్టేషన్లతో దీటుగా ఉండాలనే లక్ష్యంతో ఆధునికీకరణ నిమిత్తం ప్రవేశపెట్టిన అమృత్‌భారత్ పథకంలో దొనకొండ రైల్వేస్టేషన్ ఎంపికైంది. దీంతో దొనకొండ రైల్వేస్టేషన్‌లో దాదాపు రూ.18 కోట్లతో అభివృద్ధి పనులకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత ఏడాది ఆగస్టు 6న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన కార్యక్రమాన్ని రైల్వే అధికారులు ఎంతో ఆర్భాటంగా నిర్వహించారు. అప్పటి గుంటూరు రైల్వే డివిజనల్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్.శ్రీనివాస్ అమృత్‌భారత్ పథకం ఉద్దేశం, చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ 2024 మార్చి నాటికి అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని ఆరోజు ప్రకటించారు. దాదాపు పది నెలలుగా నత్తనడకన జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు రైల్వే అధికారులు ప్రకటించిన విధంగా దొనకొండ రైల్వేస్టేషన్ అభివృద్ధి చెందుతుందా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



రైల్వేస్టేషన్ ముందు వేసిన సిమెంట్ రోడ్డు

అమృత్‌భారత్ పథకంలో దొనకొండ రైల్వేస్టేషన్‌లో ముందుభాగంలో అధునాతనంగా తీర్చిదిద్దడం, ప్లాట్‌ఫామ్ ఆధునికీకరణ, షెడ్లు ఏర్పాటు, లిఫ్ట్ సౌకర్యంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతన వెయిటింగ్ హాల్ తదితర పూర్తి సౌకర్యాలు ఏర్పాటవుతాయని రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే, శంకుస్థాపన చేసి దాదాపు పది నెలలు పూర్తయినా కొద్దిపాటి సిమెంట్ రోడ్లు మినహా ఎటువంటి పనులు జరగలేదు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి అమృత్ భారత్ పథకంలో ఎంపికైన దొనకొండ రైల్వేస్టేషన్‌లో అన్నిరకాల మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

దర్శి, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను దర్శి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు హాలులో సీనియర్ సివిల్‌జడ్జి శివశంకర్‌రెడ్డి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్, న్యాయవాదులు యోగా గురూజీ ఆధ్వర్యంలో యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు, మానసిక ప్రశాంతతకు యోగా, ఆసనాలు ఎంతో దోహదపడతాయన్నారు. యోగా ద్వారా ప్రశాంతత పొందవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



దర్శిలో యోగా చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శివశంకర్‌రెడ్డి, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్ తదితరులు

పామూరులో.. పామూరు, జూన్ 21: క్రమం తప్పకుండా యోగ ఆసనాలు ఆచరిస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పామూరులోని యోగాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చక్కటి మార్గమన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయినీ మస్తాని, అధ్యాపకుడు జి .రమణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆసనాలు వేయించారు. స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆధర్యంలో యోగా తరగతులు నిర్వహించారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలుగ్రామాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో మన్నేపల్లి హోమియో వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు శిరీష, ఎంఈవో జి.సుబ్బయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ సుజితలు పాల్గొన్నారు. ఏబీసీ పబ్లిక్ స్కూల్, లక్కవరం జడ్పీ హైస్కూల్, వెలుగువారిపాలెం ఏఏ పాఠశాల, పలు పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కాలేషాబాబు, పోలంరెడ్డి సుబ్బారెడ్డి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీ బాలికలు యోగాడే రూపంలో యోగాచేసి అలరించారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, జూన్ 21: మండలంలోని శంకరాపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ సునీల్ మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక సమస్యలు నివారించవచ్చునని చెప్పారు. వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులతో వేయించారు.



తాళ్లూరు: కస్తూర్బా స్కూల్‌లో యోగా చేస్తున్న బాలికలు, అధికారులు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

1

శనివారం 22 జూన్ 2024



● అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు నమస్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



..అనే నేను

- వేడుకగా ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం
- ఆరోసారి కన్నా, ధూళిపాళ్ల, ఐదోసారి గొట్టిపాటి..
- నియోజకవర్గాల్లో పెద్దఎత్తున శ్రేణుల సంబరాలు













గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఉత్సాహంగా సీనియర్లు.. ఉత్సుకతతో తొలిసారి ఎన్నికైన వారు శుక్రవారం అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. ..అనే నేను అంటూ శుక్రవారం అమరావతిలోని అసెంబ్లీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత సీఎం చంద్రబాబు, ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణ స్వీకారం చేయించగా ఆ తర్వాత మంత్రులు, అక్షర క్రమంలో ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణ స్వీకారం చేశారు. అనే నేను.. శాసనసభ సభ్యుడిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతా.. అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ స్థానంలో ఉన్న బుచ్చయ్యచౌదరిని కలవడం ఆ తర్వాత చంద్రబాబు, లోకేశ్, పవన్‌కల్యాణ్‌లకు ఇతర సీనియర్ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలపగా ఆయా నేతలతో పాటు సహచరులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి తొలుత మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. సచివాలయంలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాలను వారివారి నియోజకవర్గాల్లో శ్రేణులు ప్రత్యేకంగా తిలకించారు. టపాకాయలు కాల్చి, కేకులు కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఇక గుంటూరు, బాపట్ల నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికై మంత్రులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్ (మంగళగిరి), నాదెండ్ల మనోహర్(తెనాలి), అనగాని సత్యప్రసాద్(రేపల్లె), గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి) తొలుత ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఆరోసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), ధూళిపాళ్ల నరేంద్ర (పొన్నూరు)లు ఉన్నారు. అక్షర క్రమంలో పల్నాడు జిల్లాకు చెందిన యరపతినేని శ్రీనివాసరావు(గురజాల), ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట), జూలకంటి బ్రహ్మారెడ్డి(మాచర్ల), డాక్టర్ చదలవాడ అరవిందబాబు(నరసరావుపేట), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు) ప్రమాణం చేశారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రమాణం చేయనున్నారు. బాపట్ల జిల్లాకు సంబంధించి వేగేశన నరేంద్రవర్మ(బాపట్ల), ఎంఎం కొండయ్య(చీరాల), నక్కా ఆనంద్‌బాబు(వేమూరు), ఏలూరి సాంబశివరావు(పర్చూరు) ప్రమాణ స్వీకారం చేశారు. ఇక గుంటూరు జిల్లాకు సంబంధించి గళ్లా మాధవి(గుంటూరు పశ్చిమ), మొహమ్మద్ నసీర్ (గుంటూరు తూర్పు), బూర్ల రామాంజనేయులు(ప్రత్తిపాడు), తెనాలి శ్రావణ్ కుమార్(తాడికొండ)లు శాసనసభలో ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.



ప్రమాణం చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి, ఎంఎం కొండయ్య

ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా: నారా లోకేశ్

కూటమి నేతృత్వంలో కొలువైన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా పనిచేస్తుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన భావోద్వేగ క్షణాలను ఆస్వాదిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం జీవితంలో మరపురాని మధుర ఘట్టమన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం వినియోగిస్తానని తెలిపారు.





బాపట్ల జిల్లా నుంచి ప్రమాణం చేస్తున్న అనగాని సత్యప్రసాద్, నక్కా ఆనందబాబు















● గుంటూరు జిల్లా నుంచి ప్రమాణం చేస్తున్న నారా లోకేశ్, నరేంద్ర, శ్రావణ్‌కుమార్, రామాంజనేయులు, నాదెండ్ల మనోహర్, గళ్లా మాధవి, నసీర్ అహ్మద్

● పల్నాడు జిల్లా నుంచి కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్



అసెంబ్లీకి వెళ్లే ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న చంద్రబాబునాయుడు



వెంకటపాలెంలో దారిపొడవునా పూలు చల్లిన గ్రామస్తులు

48 గంటల్లో నిందితులను పట్టుకుంటాం

బాపట్ల(ఆంధ్రజ్యోతి): యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనకు కారకులైన నిందితులను 48 గంటల్లో పట్టుకుని కోర్టులో హాజరుపరచాల్సిందిగా పోలీసులను ఆదేశించినట్లు హోంమంత్రి వంగల పూడి అనిత తెలిపారు. ఘటనాస్థలిని పరిశీలించిన అనంతరం హోంమంత్రి బాపట్ల కలెక్టరేట్‌లో ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ శ్రీధర్, చీరాల ఎమ్మెల్యే కొండయ్యలతో సమీక్షించారు. గంజాయి మత్తు లోనా, లేకబ్లేడు బ్యాచ్ వల్ల ఈ దారుణం జరిగిందా అనేది విచారణలో తేలుతుందన్నారు.బాధిత కుటుంబానికి సత్వర సాయం కింద ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల పరిహారం హోంమంత్రి అనిత చీరాల ఎమ్మెల్యే కొండయ్యకు అందించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం అందజేసిన రూ.10 లక్షల చెక్కును అందజేశారు.



యువతిపై.. అత్యాచారం, హత్య

- ఈపూరుపాలెంలో దారుణ ఘటన
- చేనేత కుటుంబంలో అలుముకున్న విషాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత
- హతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం

చీరాల, జూన్ 21: ఇంటర్ వరకు చదివి కుట్టుమిషన్ నేర్చుకుని తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్న 21 ఏళ్ల యువతి కిరాతకుల చేతిలో బలైంది. బహిర్భూమికి వచ్చిన యువతిపై అత్యాచారం చేసిన అగంతుకులు హత్య చేశారు. ఈ దారుణ ఘటన చీరాల మండలం ఈపూరుపాలెం పంచాయతీలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు.. సుమారు ఎనిమిదేళ్ల క్రితం వారు నెల్లూరు జిల్లా గూడూరు మండలం ఇందూరు నుంచి ఈపూరుపాలెం వచ్చిన చేనేత కుటుంబం స్థానికంగా ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇద్దరు కుమార్తెలతో కలిసి తల్లిదండ్రులు మగ్గం పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంటర్ వరకు చదివిన పెద్ద కుమార్తె కరోనా సమయం నుంచి ఇంటి వద్దే ఉంటుంది. టైలరింగ్ నేర్చుకుని కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుంది. అయితే శుక్రవారం ఉదయం సుమారు 5.40 గంటల సమయంలో ఆమె ఇంటికి సమీపంలోని రైలు పట్టాల ఆవతలకు బహిర్భూమికి వెళ్లింది. ఎంత సేపటికి ఆమె రాకపోవడంతో తండ్రి వెతుకుతూ రైలుపట్టాల వైపు వెళ్లాడు. అక్కడ మహిళలు ఉండటంతో వెనుదిరిగి వచ్చాడు. మరో అరగంట తర్వాత మళ్లీ వెళ్లాగా ఆ ప్రాంతంలో కుమార్తె చెప్పులు ఒక చోట, వాటర్ బాటిల్ ఒక చోట, మృతదేహం మరోచోట ఉండటాన్ని గమనించి చుట్టుపక్కల వారికి చెప్పాడు. ఆ తర్వాత పోలీసులు వచ్చి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. తమకు ఎవరిపైనా అనుమానం లేదని, అయితే ఆ ప్రదేశంలో కొందరు యువకులు గోడలపై కూర్చుంటారని, అందులో ఒకరిద్దరు ఈ ప్రాంతానికి చెందినవారని హతురాలి తండ్రి చెప్పాడు. అందుకు సంబంధించి కొందరు అనుమానితులను గుర్తించామని, వారిని మీరు గుర్తుపట్టాల్సి ఉంటుందని ఎస్పీ మృతురాలి తల్లిదండ్రులకు తెలిపారు. ఐజీ త్రిపాఠి ఎస్పీతో కలిసి ఘటనాస్థలిని పరిశీలించారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న హోం మంత్రి అనిత తదితరులు

చంద్రబాబు ఆదేశాలతో ఘటనాస్థలికి హోంమంత్రి

విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు వెంటనే హోం మంత్రి అనితను సంఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించాలని ఆదేశించారు. దీంతో హోం మంత్రి స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య, కలెక్టర్ రంజిత్‌బాషా, జేసీ శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్‌లతో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హతురాలి తల్లిదండ్రులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిందితులను 48 గంటల్లో పట్టుకుని తగిన శిక్ష పడేలా చేస్తామని భరోసా కల్పించారు. చీరాల ఏరియా వైద్యశాలలో ఉన్న సుచరిత మృతదేహాన్ని హోం మంత్రి పరిశీలించారు.

మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ల సర్టిఫికెట్ల పరిశీలన

● 'ఆంధ్రజ్యోతి' కథనంతో అధికారుల్లో కదలిక

గుంటూరు సిటీ, జూన్ 21: పక్క రాష్ట్రాల సర్టిఫికెట్లతో అక్రమంగా ప్రమోషన్‌లు పొందిన మునిసిపల్ ఇంజనీర్లకు సెగ తగులుతుంది. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ఎడిషన్‌లో 'మునిసిపాలిటీల్లో శంకర్‌దాదా' శీర్షికతో ప్రచురితమైన కథనం సంచలనం సృష్టిస్తోంది. 'ఆంధ్రజ్యోతి' కథ నానికి స్పందించిన మునిసిపల్ శాఖ రాష్ట్ర అధికారులు మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. తాజాగా అందరి విద్యార్హతల సర్టిఫికెట్‌లు పరిశీలించాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. పక్క రాష్ట్రాలకు చెందిన సర్టిఫికెట్లుతో ప్రమోషన్ పొందినవారి జాబితా తయారు చేయాలని సూచించినట్లు సమాచారం. తీగ లాగితే డొంక కదిలినట్లు 2008నుంచి మునిసిపాలిటీల్లో జరిగిన అన్ని ప్రమోషన్‌లపై విచారణ జరగనుండటంతో కొందరు ఇంజనీర్లు హడలిపోతున్నారు. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన కొందరు అధికారుల శైలిపై కూడా విచారణ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమోషన్‌లు ఇచ్చే సమయంలో ఉన్న అధికారుల మెడకు కూడా ఈ వ్యవహారం చుట్టుకునే అవకాశం కనిపిస్తోంది.

రామాపురం బీచ్ ఘటనపై మంత్రి రవికుమార్ ఆరా

చీరాల, జూన్21: రామాపురంలో నలుగురు యువకులు గల్లంతై మృతి చెందిన సంఘటనపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడారు. ఇద్దరు మృతదేహాలు లభ్యమయ్యాయని, మరో ఇద్దరు కోసం గాలిస్తున్నట్లు అధికారులు వివరించారు. అవసరమైతే అదనపు సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను రవికుమార్ ఆదేశించారు. చీరాల సమీపంలోని బీచ్‌ల వద్ద ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి రవికుమార్ సూచించారు.

గొట్టిపాటి రవికుమార్ అను నేను...

ఎమ్మెల్యే గా ఐదో సారి ప్రమాణం చేసిన రవికుమార్

అద్దంకి, జూన్21: అద్దంకి ఎమ్మెల్యేగా ఎన్నికైన గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రమాణం చేశారు. మార్టూరు నియోజకవర్గంలో 2004లో విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్ అనంతరం 2009 నుంచి వరుసగా 4 సార్లు విజయం సాధించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గతంలో ఎవరికి రాని విధంగా సుమారు 25 వేల మెజార్టీ సాధించిన రవికుమార్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది. శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గా ప్రమాణం చేసిన గొట్టిపాటి రవికుమార్ ప్రొటెం స్పీకర్ స్థానం లో ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.


ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న రవికుమార్

అసెంబ్లీలో ఏలూరి ప్రమాణ స్వీకారం


ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న ఏలూరి

పర్చూరు, జూన్ 21: పర్చూరు శాసన సభ్యునిగా శుక్రవారం ఏలూరి సాంబశివరావు శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరి సాంబశివరావు అనే నేను పర్చూరు శాసన సభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసి అభివాదం తెలిపారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు ఏలూరిని ఆప్యాయంగా పలుకరించారు.

నేడు బాధ్యతలు చేపట్టనున్న గొట్టిపాటి



అద్దంకి, జూన్ 21: వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గం నుంచి తొలిసారిగా మంత్రి పదవి పొందారు. శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు విద్యుత్ శాఖమంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. రవికుమార్ 2004లో మార్టూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. మార్టూరు నియోజకవర్గం రద్దు కావటంతో 2009 ఎన్నికల నుంచి వరుసగా అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీ చేసి 4 సార్లు విజయం సాధించారు. ఇప్పటికి 5 సార్లు విజయం సాధించగా ఒక సారి పోటీ చేసిన వారెవరూ గొట్టిపాటిపై రెండవ సారి పోటీ చేయకపోవటం విశేషం. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు చిన్నా పెద్ద తేడా లేకుండా ఎవరి ఇంట్లో ఏ చిన్న కార్యక్రమం జరిగినా హాజరవుతూ అందరి వాడిగా ప్రత్యేక స్థానం పొందారు. దీంతో పార్టీలతో పని లేకుండా గొట్టిపాటికి సొంత కేడర్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ఏ పార్టీ నుంచి పోటీ చేసినా రవికుమార్ వరుసగా విజయం సాధిస్తున్నారు. 1955 లో అద్దంకి నియోజకవర్గం ఏర్పడగా పలువురు ప్రాతినిధ్యం వహించినప్పటికి ఇంత వరకు ఏ ఒక్కరికి కూడా మంత్రి వర్గంలో స్థానం దక్కలేదు. గొట్టిపాటి రవికుమార్ వరుస విజయాలు సాధించటంతో పాటు అద్దంకి నియోజకవర్గం నుంచి తొలిసారి మంత్రి వర్గంలో స్థానం పొందారు. శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు విద్యుత్‌శాఖమంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు తీసుకోనున్నారు.

ద్రోణాదులలో ఏరువాక సందడి

మార్టూరు, జూన్ 21: ఏరువాక పౌర్ణమి సందడి మండలంలోని ద్రోణాదుల గ్రామంలో శుక్రవారం రాత్రి కనిపించింది. గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన రైతులు దాదాపు 20 కు పైగా ట్రాక్టర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పూసపాడు నుంచి తెప్పించిన ప్రత్యేక బ్యాండు మేళాలతో ఊరేగింపుగా ఒకదానివెంట మరో ట్రాక్టరు తిరుగుతూ గ్రామంలో సందడి చేశారు. వారి ట్రాక్టర్లకు తెలుగుదేశం పార్టీ జెండాలను కట్టి ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధులలో తిరిగారు. అనంతరం గ్రామంలోని శివాలయం చుట్టూ ట్రాక్టర్లతో ప్రదక్షిణలు చేసి ఈ ఏడాది పంటలు సక్రమంగా పండాలని స్వామి వారిని వేడుకున్నారు. తరువాత దేవాలయంలో రైతులు పూజలు చేశారు. అనంతరం కొంతమంది రైతులు ట్రాక్టర్లతో పొలాలకు వెళ్లి ప్రారంభసూచికంగా సాగు పనులను చేపట్టారు.

కల్వర్టును నిర్మించారు ... రోడ్డు వేయడం మరిచారు

● వాహనదారుల అవస్థలు

అడుసుమల్లి(పర్చూరు), జూన్ 21: పర్చూరు - గుంటూరు ఆర్అండ్‌బీ రోడ్డులోని అడుసుమల్లి వద్ద లక్షల రూపాయల నిధులు వెచ్చించి కల్వర్టు నిర్మాణం చేసిన అధికారులు రోడ్డును ఏర్పాటు చేయక పోవటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అడుసుమల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నేల చప్టా స్థానంతో కల్వర్టును ఏర్పాటు చేశారు. అయితే రోడ్డు నిర్మాణం వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీంతో రోడ్డు సక్రమంగా లేక గుంతలమయం కావటంతో వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

రాత్రి సయయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని వాహనదారులు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షం పడినా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక పక్క అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు మరో పక్క గుంతలు కావటంతో వర్షాకాలంలో పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని ప్రజలు అంటున్నారు. పర్చూరు, చీరాల, చిలకలూరిపేట, ఇంకొల్లు తదితర ప్రాంతాల నుంచి పర్చూరు కూడలిగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈమార్గం ద్వారా రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రోడ్డులో పరిస్థితి ఇలా ఉన్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు నిర్మాణాన్ని అభివృద్ధి చేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


గుంతలతో అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి



ఓటమి ఎరుగని ధీరుడు
గొట్టిపాటికి అభినందనలు
పెదనాన్న దివంగత మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి హనుమంతరావు గారి
ఆశయసాధనతో మార్టూరు నుండి రాజకీయ రంగప్రవేశం చేసి...
అద్దంకి నియోజకవర్గాన్ని సొంత అడ్డాగా మార్చుకొని
వరుస విజయాలతో విజయఢంకా మోగిస్తూ
ఓటమి ఎరుగని ధీరుడుగా నిలిచి...
అందరివాడుగా ప్రత్యేక గుర్తింపు పొంది...
అద్దంకి చరిత్రలో మొట్టమొదటిసారి మంత్రి పదవి పొంది
నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు చేపడుతున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి శుభాభినందనలు...
భవిష్యత్‌లో మరెన్నో పదవులు అధిరోహించాలని
మనసారా కోరుకుంటూ...
నాగినేని రామకృష్ణ
టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు
కరి పరమేష్
క్లస్టర్ ఇన్‌చార్జి-6
అద్దంకి
మానం
మురళీమోహన్‌దాస్
క్లస్టర్ ఇన్‌చార్జి, చినకొత్తపల్లి
పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మండల తెలుగుదేశం పార్టీ
మాజీ అధ్యక్షులు, శంఖవరప్పాడు
చాగంటి రాజేంద్రప్రసాద్
సొసైటీ మాజీ అధ్యక్షులు
ధర్మవరం
కఠారి నాగేశ్వరరావు
మండల తెలుగుదేశం పార్టీ
అధ్యక్షులు, కలవకూరు
జొన్నలగడ్డ గోపి
టీడీపీ మండల తెలుగు యువత
అధ్యక్షులు, ధేనువుకొండ
మాలాది
కోటేశ్వరమ్మ నటరాజ్
ఎంపీటీసీ, జార్లపాలెం
బండారు రాఘవ
బీసీ సెల్ అధ్యక్షులు
చినకొత్తపల్లి
మాదాల శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు,
వెంపరాల
గాలం శ్రీనివాసరావు
సర్పంచ్
కుంకుబాడు
అడుసుమల్లి
భారతీ శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్
తిమ్మాయపాలెం
పెంట్యాల
రామాంజనేయులు
తెలుగు యువత
నాగులపాడు
గుర్రం నాగరాజు
బీసీ సెల్ నాయకులు
గుర్రంవారిపాలెం
సర్రా వీరయ్య
టీడీపీ గ్రామ నాయకులు
మోదేపల్లి
రాయుడు నరేంద్ర
టీడీపీ నాయకులు
చక్రాయపాలెం
వేములపాటి
రాజశేఖరరెడ్డి
మాజీ సర్పంచ్
రామాయపాలెం
కోండ్రు
వీరాంజనేయులు
(పంతులు)
ఎస్సీ సెల్ నాయకులు,
శంఖవరప్పాడు

అధైర్య పడొద్దు ... అండగా ఉంటాం

- సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు
- హోంమంత్రి అనిత వెల్లడి
- తక్షణ సాయంగా రూ.10లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కొండయ్య



హత్యకు గురైన సుచరిత తల్లికి రూ.10లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 21 : 'జరిగిన సంఘటన బాధాకరం. హృదయవిదారకం. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. హోంమంత్రి వంగలపూడి అనితను పంపారు. పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భయపడొద్దు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని' చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య అన్నారు. చీరాల మండలం ఈపురుపాలెం సీతారాంపేటలో జరిగిన ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హోంమంత్రి వంగలపూడి అనిత రూ.10లక్షల చెక్కును శుక్రవారం రాత్రి బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యకు అందజేశారు. ఆ రూ.10 లక్షల చెక్కును ఈపురుపాలెంలో బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కొండయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబానికి భరించలేని కష్టం వచ్చింది. అందరం అండగా ఉంటాం. ఏ మాత్రం దిగులు చెందొద్దని భరోసా కల్పించారు. సదరు కుటుంబం ఇటీవల జరిగిన ఎన్నికలలో తమకు ఎంతో కష్టపడి పనిచేసిందన్న విషయాన్ని మననం చేశారు. పార్టీ కార్యకర్త అయినా , సానుభూతిపరులైనా ఎవరికి ఏ కష్టం వచ్చినా అటు పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని చెప్పారు. ఉమ్మడి కుటుంబంలా మన ప్రయాణం ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సింథైట్ ఫ్యాక్టరీ కార్మికుల రాస్తారోకో



హైవేపై రాస్తారోకో చేస్తున్న సింథైట్ ఫ్యాక్టరీ కార్మికులు

మేదరమెట్ల, జూన్ 21 : మేదరమెట్లలోని జాతీయ రహదారిపై సింథైట్ ఫ్యాక్టరీ కార్మికులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కొరిశపాడు ఎస్ఐ వారితో మాట్లాడి అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణ వద్దకు తీసుకువెళ్ళారు. రాస్తారోకో చేస్తే కేసులు నమోదు చేస్తామని, జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కల్పించకూడదని వారిని హెచ్చరించారు. రాస్తారోకో చేయడానికి కారణాలను సీఐ వారిని అడిగి తెలుసుకున్నారు. యాజమాన్యం ఫ్యాక్టరీని మూసి వేస్తామని చెప్పిందని, అందుకే తాము రాస్తారోకో చేస్తున్నామని తెలిపారు. ఫ్యాక్టరీ మూసి వేస్తామంటే ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేయాలి లేదా జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కారించుకోవాలి కానీ ఇలా రాస్తారోకో చేయడం ఏమిటని సీఐ శివరామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఈ తరుణంలో అక్కడికి చేరుకున్న స్థానికులు కార్మికులతో వాదనకు దిగారు. 10 వేల మందికిపైగా జనాభా ఉన్న మేదరమెట్ల ప్రజల ఆరోగ్యం ఏమి అయినా పర్వా లేదు కాని, మీ రెండు వందల కుటుంబాల గురించి రోడ్డెక్కుతారా అని అని ప్రశ్నించారు. అయితే ఫ్యాక్టరీలోని ఉద్యోగులు ఎవరూ ఈ రాస్తారోకోలో పాల్గొనలేదు. రాస్తారోకోతో జాతీయరహదారిపై వాహనాలు చాలా దూరం వరకు నిలిచిపోయాయి. సీఐ వారిని హెచ్చరించిన అనంతరం రాస్తారోకోను విరమించారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి



బ్యాంకింగ్ రంగంపై అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న శ్రీహర్షిణి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు

మార్టూరు, జూన్ 21: విద్యార్థులు ఆన్‌లైన మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని శ్రీహర్షిణి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీహర్షిణి కళాశాలలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్నస్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రీసోర్ పర్సన్ వై. రవితేజ అధ్యక్షత వహించగా స్థానిక కెనరా బ్యాంక్ మేనేజరు రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కెనరా బ్యాంక్ మేనేజరు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీలపై డిపాజిట్ ఖాతాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. తొలుత అందరూ బ్యాంక్ ఖాతాదారులుగా ఉండాలన్నారు, మొబైల్ బ్యాంకింగ్‌ను వినియోగించుకోవాలని, ఎడ్యుకేషన్ రుణాలు, ఇన్సూరెన్సు తదితర అవకాశాలు గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ ఎస్ కోటేశ్వరరావు, జె చినబాబు, ఏపీయం రాజారత్నం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బ్యాంకింగ్ రంగంపై అవగాహన కలిగిఉన్న విద్యార్థులకు బహుమతులను అందచేశారు.

రాష్ట్ర ఫ్యాప్టో కోశాధికారిగా సుబ్బారావు

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చింతల సుబ్బారావును రాష్ట్ర ఫ్యాప్టో నూతన కమిటీ కార్యవర్గంలో కోశాధికారిగా ఎన్నుకున్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

వీధికెక్కిన ఆస్తి వివాదం

- మాజీ మంత్రి వద్ద పంచాయితీ

చీరాల, జూన్ 21 : చీరాల నియోజవర్గంలో ప్రముఖులుగా చెలామణి అవుతున్న ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల మధ్య ఆస్తి వివాదం వీధికెక్కింది. ఆ వివాదం మాజీ మంత్రి వద్దకు పంచాయతీకి వెళ్లింది. దీనికి సంబంధించి పలు వ్యాపారవర్గాల్లోను, రాజకీయ వర్గాల్లోను చర్చ సాగుతోంది. చీరాలలోని ఓ సినిమా హాలు, దానికి వెంట ఉన్న ఖాళీ స్థలానికి సంబంధించి క్రయ, విక్రయదారుల మధ్య వివాదం కొంత కాలంగా నివురుగప్పిన నిప్పులా ఉంది. తాజాగా శుక్రవారం ఆ స్థలం వద్ద ఇరు వర్గాలకు చెందిన వారు బలనిరూపణకు దిగారు. ఒకింత తోపులాట, వాగ్వాదాలు జరిగాయి. సదరు వ్యక్తులు సంఘంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్నవారు కావటంతో ఆ దారివెంట రాకపోకలు సాగించేవారు ఆ దృశ్యాలను చూసి రూపాయి దగ్గర చిన్నా, పెద్ద లేదు. అంతా వీధిన పడేవారే అంటూ వ్యాఖ్యానించటం విశేషం. ఈ క్రమంలో సదరు వాదులాట, తోపులాటలను సర్దిపుచ్చి ఓ బంగారు దుకాణం వ్యాపారి పెద్దమనిషి పాత్ర పోషించారు. వీరందరు అంతిమంగా మాజీ మంత్రి వద్దకు పరిష్కారం కోసం, పంచాయితీ నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ ఆస్తివివాదం రాజకీయరంగు పులుముకుందని, వాస్తవాలు క్రమేణా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలతో పాటు, వ్యాపార వర్గాల్లోను చర్చ సాగుతోంది.

తహసీల్దారుకు చిత్రపటాలు అందజేత



చిత్రపటాలు అందజేస్తున్న టీడీపీ నేతలు

ఇంకొల్లు, జూన్ 21: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నూతన చిత్రపటాలను మండల టీడీపీ నేతలు అందజేశారు. తహసీల్దారు ప్రమీలకి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, మాజీ జడ్పీటీసీ గుంజి వెంకట్రావు, వలేరు మార్క్,కరి శ్రీనివాసరావు, బోడావుల శివయ్య, జరుగుల శ్రీను, సాంబయ్య, తపార్టీ నాయకులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి యోగా

- జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి



పర్చూరులో యోగాపై మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి

పర్చూరు, జూన్ 21: మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ఎంతగానో దోహద పడుతుందని పర్చూరు జూనియర్ సివిల్ న్యాయాధికారి పి.శాంతి అన్నారు. ప్రపంచాయోగా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవనంలో యోగాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక శ్రమతో కొన్ని వ్యాధులు దూరం అవుతాయన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయాలని సూచించారు. రోటరీ ఉపాధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యోగాకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పర్చూరు బార్‌అసోషియేషన్ అధ్యక్షులు దగ్గుబాటి రమణి, న్యాయవాదులు రావి సత్యన్నారాయణ, ఒగ్గిశెట్టి గోవిందరాజులు, ఎం.వీరాంజనేయులు, తులసి రాజేష్, కోర్టు సిబ్బంది, రోటరీ సభ్యులు కోమటి ఆంజనేయులు, కాసా అశోక్‌బాబు పాల్గొన్నారు. అనంతరం యోగా శిక్షణ నిర్వహించారు.

యోగాతో శారీరక, మానసిక పటుత్వం

చినగంజాం : క్రమం తప్ప కుండా యోగా సాధనతో శారీరక, మానసిక పటుత్వం పెరుగుతుందని యోగా గురువు వలివేటి వెంకటరామానుజం అన్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక జడ్పీ పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. చినగంజాం భావనారాయణస్వామి కల్యాణ మండపంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చినగంజాం జడ్పీపాఠశాల హెచ్.ఎం డి.రత్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలు జయించే..

అద్దంకిటౌన్ : యోగాతో ఆరోగ్య సమస్యలను జయంచి ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించవచ్చు అని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఎంఈవో బి. సుధాకరరావులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని బొమ్మనంపాడుల ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు యోగాపై శిక్షణ కార్యక్రమం రిటైర్డ్ పీఈటీ ఎన్. గోపాలరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గాయత్రి, బాపట్ల జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం. విష్ణుప్రసాద్, పీడీలు సుబ్బారావు, సుదర్శన్‌రాజు, పీఈటీలు హనుమంతరావు, మధు, గ్రామస్థులు పాల్గొన్నారు

ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం

మార్టూరు : విద్యార్థులు చిన్నతనం నుంచి యోగాపట్ల అవగాహనతో ఉండాలన్నారు. యోగా చేయడం వలన ఆరోగ్యంతో పాటు ఆత్మ విశ్వాసం పెరుగుతుందని చీరాల డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి నిర్మలాదేవి అన్నారు. మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌లో ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని మార్టూరు, వలపర్ల, తదితర జడ్పీ హైస్కూల్స్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగాతో పాటు పలు ఆసనాలను చేయించారు.

పూనూరులో వైభవంగా రథోత్సవం

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 21: యద్దనపూడి మండలంలోని పూనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. గురువారం రాత్రి దేవస్థానంలో వేణు గోపాల స్వామి కల్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. అనంతరం శనివారం సాయంత్రం రథోత్సవంలో భాగంగా స్వామి వారి దంపతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాలతో పుర వీధులలో ఊరేగించారు. గ్రామస్థులు ఎంతో ఉత్సాహంతో రథోత్సవంలో పాల్గొన్నారు. దేవదాయ అధికారి నాగయ్య పర్యవేక్షణలో కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

ద్రోణాదులలో అంకమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

మార్టూరు, జూన్21: మండలంలోని ద్రోణాదుల గ్రామంలో అంకమ్మ దేవతా శక్తి క్షేత్రంలో 6 వ బ్రహ్మోత్సవాలు రెండు రోజులు నుంచి ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు.శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకం, అలంకరణ, సహస్రనామాలతో కుంకుమార్చన, మహానివేదన, తీర్థప్రసాద వితరణ జరిగింది. అదేవిధంగా శనివారం చండీహోమం నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యుదాఘాతంలో లైన్‌మన్‌కు తీవ్ర గాయాలు

అద్దంకి, జూన్21: విద్యుదాఘాతానికి గురై లైన్‌మన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు అద్దంకి పట్టణంలోని బ్రహ్మానందం కాలనీ రోడ్డులో శు క్రవారం విద్యుత్ మరమ్మతులు చేసేందుకు స్తంభం పైకి ఎక్కిన లైన్‌మన్ ఎన్. నాగేశ్వరరావు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఎల్‌సీ తీసుకోకపోవటంతో 11 కెవి లైన్ నుంచి విద్యుత్ ప్రసరణ జరిగి విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిసింది. నాగేశ్వరరావును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ప్రాణాపాయం నుంచి బయటపడ్డప్పటికి ఓ చేయి తీసి వేయాల్సి వస్తుందని వైద్యులు చెప్పినట్లు సమాచారం.

నేడు తాటివారిపాలెంలో సీతారాముల కల్యాణం

మార్టూరు, జూన్ 21: మండలంలోని తాటివారిపాలెం గ్రామంలో శనివారం ఉదయం రామాలయంలో సీతారాములకల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ముప్పాళ్ల శ్రీనివాసాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయం 4 వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం దేవాలయ ప్రాంగణంలో యజ్ఞయాగాదులు, విశేష పూజలు అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహిస్తామన్నారు. అనంతరం అన్నదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.


ప్రజానేత
గొట్టిపాటి గారికి
అభినందనలు
ఓటమి ఎరుగని నేత...
అద్దంకి నియోజకవర్గంను
అభివృద్ధి పథంలో నడిపిస్తూ...
అద్దంకి చరిత్రలో తొలిసారి
మంత్రివర్గంలో స్థానం పొంది నేడు
విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
అభినందన మందారమాల..
వారు భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు
అధిరోహించాలని కోరుకుంటూ...
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
బొడ్డపాటి రవిబాబు
రవి బార్ & రెస్టారెంట్, అద్దంకి


గొట్టిపాటికి శుభాకాంక్షలు
జనహృదయనేత, రైతుల, పేదల పక్షపాతి,
నిరంతరం అభివృద్ధికి పాటుపడుతూ
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ...
ఓటమి ఎరుగని నాయకుడు
వరుసగా 5 సార్లు శాసనసభకు ఎన్నికైన
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు
చేపడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు...
మరెన్నో ఉన్నత పదవులు
అధిరోహించాలని కోరుకుంటూ...
కోటా శ్రీనివాసరావు
తెలుగుదేశం నాయకులు
కుర్రవానిపాలెం
నాదెండ్ల భవన్నారాయణ
శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్,
శ్రీలక్ష్మీ శ్రీనివాస ట్రేడింగ్
దేవదుర్గ - కర్ణాటక
వజ్జా సతీష్
జయశ్రీ ట్రేడర్స్,
దేవదుర్గ - కర్ణాటక
నాదెండ్ల లక్ష్మయ్యచౌదరి
తెలుగుదేశం నాయకులు
కుర్రవానిపాలెం
నాదెండ్ల సురేష్‌బాబు
శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్
ఆల్‌మెల్, కర్ణాటక
శ్రీ గొట్టిపాటి
రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
కుర్రవానిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,
ఎస్సీ కాలనీ తెలుగుదేశం కార్యకర్తలు


శుభాకాంక్షలు
అద్దంకిని సొంత అడ్డాగా చేసుకొని ఘన విజయాలతో
విజయ దుందుభి మోగిస్తూ... అద్దంకి చరిత్రలో తొలిసారి మంత్రి పదవి
దక్కించుకొని నేడు విద్యుత్ శాఖామాత్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి శుభాకాంక్షలు..
వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని
కోరుకుంటూ...
సందిరెడ్డి రమేష్
పిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
సందిరెడ్డి శ్రీనివాసరావు
మాజీ జడ్పీటీసీ
యేజెండ్ల నాగరాజు
19వ వార్డు కౌన్సిలర్
దామా హనుమంతరావు
టిడిపి సీనియర్ నాయకులు
మాగులూరి తిరుపతమ్మ గోపి
4వ వార్డు కౌన్సిలర్
మిద్దెబోయిన పాపారావు
2వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
యర్రాకుల రామాంజనేయులు
టిడిపి బిసి సెల్ నాయకులు
మద్దా ఆంజనేయులు
మాజీ వార్డు మెంబర్
నాదెండ్ల సుబ్బారావు
మున్సిపల్ కాంట్రాక్టర్
ఆకుల కోటేశ్వరరావు
మాజీ వార్డు మెంబర్
షేక్ వలి
17వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
షేక్ రహమాన్
1వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్
షేక్ ఖాశింసాహెబ్
మాజీ వార్డు మెంబర్
యేజెండ్ల ఆంజనేయులు
శిఖరకొండ ట్రస్టు బోర్డు మాజీ మెంబర్
అద్దంకి హనుమంతరావు
తాడిబోయిన వెంకటేశ్వర్లు
మేదరమెట్ల నరశింహారావు
గోరంట్ల కోటేశ్వరరావు (జి.కె.)
బెజవాడ రామారావు
గోరంట్ల పేరయ్య
మలాది నారాయణ
పోతినేని కిషోర్
గోరంట్ల చంద్రశేఖర్
నరిశెట్టి విజయ్
నరిశెట్టి సాంబయ్య
మెల్లెంపూడి శ్రీహరి
సందిరెడ్డి వీరాంజనేయులు
మలాది రంగారావు
కాకాని సురేష్
యర్రగుంట్ల ఖగరాజం
నరిశెట్టి నారాయణ
నరిశెట్టి లక్ష్మణరావు
కాకాని తిరుమలరావు
మలాది భగవాన్
కన్నెబోయిన గణేష్
ఇక్కుర్తి కొండలు
కావూరి నాగమ్మ
కోండ్రు వీరాంజనేయులు
మంగమూరి శేషగిరిరావు
నాగులపాడు సొసైటీ మాజీ డైరెక్టర్
జాగర్లమూడి వేణు
అడుసుమల్లి వెంకటేశ్వర్లు (చిన్నా)
షేక్ మీరావలి, RMP
పింగలి రాఘవరావు



మాలకొండ హుండీల ఆదాయం రూ.1.25 కోట్లు

వలేటివారిపాలెం, జూన్ 21 : మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి 12 శనివారాలకుగాను 34 హుండీల ద్వారా రూ.1,25,69,286 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మాలకొండలోని కల్యాణ మండపంలో శుక్రవారం కందుకూరు గ్రూప్ టెంపుల్ కార్యనిర్వాహణాధికారులు వై. బైరాగి చౌదరి, వీవీఎల్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. నగదుతోపాటు 271 గ్రాముల బంగారం, 2.03 కిలోల వెండి, 250 యూఎస్ డాలర్లు, 2 వేల నిప్పోన్‌గొంకో డాలర్లు, 200 యూఏఈ డైమండ్స్, 12 సింగపూర్ డాలర్లు, 20 ఎన్‌రోస్ డాలర్లు, 1 బూటాన్ డాలర్, 200 ఇంగ్లండ్ పౌండ్స్ లభించాయి.

అనే నేను ...



...అనే నేను శాసనసభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాలను శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను' అంటూ జిల్లాలో కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ప్రజలు పెట్టుకున్న ఆశలు, అప్పగించిన ఆశయాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఎమ్మెల్యే గర్వంగా ప్రమాణస్వీకారం చేయడం విశేషం. అసెంబ్లీ సమావేశాల తొలిరోజునే జిల్లాలోని ఎనిమది మంది ఎమ్మెల్యేలూ ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిలతోపాటు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. వీరిలో ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆనం రామనారాయణరెడ్డి ఆరోసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగుపెట్టగా, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. పొంగూరు నారాయణ గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. వీరంతా ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాలను నిలబెట్టుకుంటామంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రతినబూనారు. శుక్రవారం నుంచి అధికారికంగా శాసనసభ్యుల హోదాలో వీరంతా ప్రజాసేవలో తరించనున్న నేపథ్యంలో వారి అంతరంగం వారి మాటల్లోనే...



- అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం
- సీనియర్లు, జూనియర్లతో కూడిన టీం
- తొలిసారిగా అసెంబ్లీకి నలుగురు ఎమ్మెల్యేలు
- నియోజకవర్గాల అభివృద్ధే అందరి ధ్యేయం
- 'ఆంధ్రజ్యోతి'తో శాసనసభ్యుల మనోగతం



బాధ్యతగా పని చేస్తా

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి చేశా. ఇప్పుడు మరింత బాధ్యతగా పని చేస్తా. సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. పార్టీ కోసం చెమటోడ్చిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. కార్యకర్తల సంక్షేమాన్ని ప్రత్యేకంగా తీసుకుంటా. జిల్లా అభివృద్ధికి నా అనుభవంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తా.

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్వేపల్లి



ప్రమాణస్వీకారం అనంతరం అభివాదం చేస్తున్న మంత్రి ఆనం

నా ప్రథమ కర్తవ్యం 'ప్రకాశం'లో కలవడమే!



కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడమే నా ప్రథమ ప్రాధాన్యం. అలాగే రామాయపట్నం పోర్టు అనుబంధంగా, నియోజకవర్గవ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటు జరిగేలా చూసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా. రాళ్లపాడు రిజర్వాయరుకు సోమశిల జలాశయం నుంచి రావాల్సిన 1.5 టీఎంసీల నీరు పూర్తిస్థాయిలో ఏటా వచ్చేలా చూస్తాను. అలాగే కందుకూరు పట్టణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించి పని చేస్తా. సాగునీటి కొరత ఉన్న వలేటివారిపాలెం మండలం వంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా. చంద్రబాబు, లోకేష్‌ల ప్రోత్సాహం, మంత్రివర్గ పెద్దల తోడ్పాటుతో నియోజకవర్గ అభివృద్ధిలో నా ముద్ర వేయగలనన్న నమ్మకం ఉంది.

- ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు



యుద్ధప్రాతిపదికన పెండింగ్ పనులు

ముప్పై ఏళ్ల తరువాత నెల్లూరు నగర నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉంది. 71వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో నాకు భారీ విజయం తెచ్చిపెట్టారు. ప్రజల రుణం తీర్చేలా నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. నెల్లూరు సిటీలో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. అలాగే నియోజక వర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నామీద నమ్మకంతో రాజధాని నిర్మాణ బాధ్యతను అప్పగించారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. నిర్ణయించుకున్న గడువు లోపు అద్భుతమైన రాజధానిని నిర్మించాలి.

- పొంగూరు నారాయణ, నెల్లూరు సిటీ

నీటి సౌకర్యం, ఉపాధి కల్పనే లక్ష్యం



ఉదయగిరి నియోజకవర్గంలో ప్రధానంగా సాగు, తాగునీటి కష్టాల తోపాటు వలసల నివారణకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఈ మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టా. నియోజకవర్గంలోని ఏ పల్లెలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చోట శుద్ధిజల కేంద్రాలు ఏర్పాటు చేయిస్తాను. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి పనులు చేపడతాం. అన్నిరంగాల్లో వెనుకబడిన ఉదయగిరి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ్య సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.

- కాకర్ల సురేష్, ఉదయగిరి

అభివృద్ధితో కృతజ్ఞత చాటుకుంటా



కేవలం 22 రోజుల వ్యవధిలోనే కోవూరు నియోజక వర్గ ప్రజలు నా వెంట నిలబడి భారీ మెజార్టీతో దీవించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చాను. ఆ మాట నిజం చేసి చూపిస్తా. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొస్తా. ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తా. అన్ని విధాలుగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలపట్ల ఉన్న కృతజ్ఞతను చాటుకుంటా.

- వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోవూరు

కావలి అభివృద్ధికి కృషి



ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా. తీరప్రాంత ప్రజలు రాకపోకలు సాగించే కావలి-తుమ్మల పెంట రోడ్డు నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇస్తా. అధ్వానంగా ఉన్న కావలి-ముసునూరు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా. అసంపూర్తిగా ఉన్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి చేసి మత్స్యకారుల చిరకాల కల నెరవేరుస్తా. ముసునూరు బైపాస్ నుంచి మద్దూరుపాడు వరకు రైల్వే ట్రాక్‌కు పడమర లింక్ రోడ్డు నిర్మించి, కావలిలోకి వాహనాల రద్దీని తగ్గించేందుకు కృషి చేస్తాను. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లతోపాటు ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతా.

- దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి

మరింత అభివృద్ధి చేస్తా



నెల్లూరురూరల్ నుంచి వరుసగా మూడు సార్లు గెలిచి ప్రమాణ స్వీకారం చేయడం గర్వంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల సహకారంతో రూరల్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా. కక్ష సాధింపులు ఉండవు. ప్రశాంత వాతావరణమే లక్ష్యం. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన న్యాయం చేస్తా. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా. నియోజకవర్గంలో పెండింగ్ పనుల పూర్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా.

- కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి బృందం)

ఉమ్మడి నెల్లూరులో
టైగర్ కారిడార్



ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో టైగర్ కారిడార్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర అటవీ శాఖకు పంపింది. ఇటు శేషాచలం నుంచి అటు నల్లమల అడవుల మధ్యనున్న తిరుపతి, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కలుపుతూ ఈ టైగర్ కారిడార్ ఏర్పాటు కానుంది.

- నాలుగు జిల్లాలను కలుపుతూ ఏర్పాటు
- పెద్ద పులుల సంచారంతోనే నిర్ణయం
- ఇప్పటికే కేంద్రానికి చేరిన ప్రతిపాదనలు
- అటవీ సిబ్బందికీ శిక్షణ పూర్తి

నెల్లూరు (వెంకటేశ్వరపురం) జూన్ 21 : నెల్లూరు-కడప జిల్లాల మధ్యనున్న అటవీ ప్రాంతంలో కొన్నేళ్లుగా పెద్దపులుల సంచారం పెరుగుతున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. రెండేళ్ల క్రితం ఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలో ఓ ఆడ పులి పాదముద్రలను గుర్తించారు. తాజాగా మర్రిపాడు మండలం కదిరినాయుడిపల్లి వద్ద మగ పులికి చెందిన పాదముద్రలను అటవీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో టైగర్‌కారిడార్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలనే దానిపై అటవీ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని వెంకటగిరి, ఆత్మకూరు, రాపూరు, ఉదయగిరి రేంజ్‌లలో దాదాపు 1.50 లక్షల హెక్టార్లు టైగర్ కారిడార్ పరిధిలోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ మేరకు పూర్తిస్థాయి నివేదికలను జిల్లా అధికారులు రాష్ట్ర కార్యాలయానికి పంపారు. అయితే, ఈ టైగర్ కారిడార్ దాదాపు నాలుగు జిల్లాల పరిధిలో విస్తరించి ఉండనున్నది. నెల్లూరు జిల్లాలోని నాలుగు రేంజ్‌లతో పాటు తిరుపతి జిల్లాలోని పలు రేంజ్‌లు, కడప పరిధిలో బద్వేల్, ప్రొద్దుటూరు రేంజ్‌లు, ప్రకాశం జిల్లా గిద్దలూరు పరిధిలో కనిగిరి రేంజ్ ఇలా నాలుగు జిల్లాల అటవీ ప్రాంతంలో దాదాపు 4 లక్షల హెక్టార్లలో ఈ టైగర్ కారిడార్ ఏర్పాటు కానుంది. కారిడార్ ఏర్పాటుపై ఇప్పటికే జిల్లాలో అటవీ అధికారులకు, సిబ్బందికి నాగార్జునసాగర్ టైగర్ రిజర్వుఫారెస్ట్ పరిధిలోని సున్నిపెంటలోని ప్రత్యేక ప్రావీణ్యం ఉన్న అధికారులతో శిక్షణ ఇచ్చారు. టైగర్ కారిడార్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఎలా ఏర్పాటు చేయాలి? కారిడార్ ప్రాంతాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.

● ప్రత్యేక కార్యచరణ అవసరం

టైగర్ కారిడార్‌లో తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అటవీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కారిడార్ పరిధిలో అనేక చోట్ల కెమెరాల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు. అదేవిధంగా పెద్దపులులు సంచరించే ప్రాంతాల్లో జింకలను, కణుజులను ఎక్కువగా పెంచాల్సి ఉంటుంది. ఆహారంగా వాటిని పులి తీసుకుంటుంది. అదేవిధంగా మంచినీటి తొట్టెలనూ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇక పెద్దపులులు తిరిగే ప్రాంతాల్లో చెట్లను నరకకూడదు. తరచూ అటవీ అధికారులు క్యాంపులను ఏర్పాటు చేసి అడవుల్లో చేయాల్సిన ఏర్పాట్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అదే విధంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అడవుల్లోకి వెళ్లకుండా చూడాలి. హెచ్చరిక బోర్డులనూ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

● టైగర్ కారిడార్‌పై ప్రతిపాదనలు పంపాం



మర్రిపాడు ప్రాంతంలో సేకరించిన పెద్దపులి పాదముద్రలను చూపుతున్న డీఎఫ్‌వో చంద్రశేఖర్ (ఫైల్)

నెల్లూరు జిల్లాలో పెద్దపులుల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో టైగర్ కారిడార్ ఏర్పాటు అనివార్యం కానుంది. అందుకోసం రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం. నెల్లూరు జిల్లాలో రాపూరు, ఉదయగిరి, వెంకటగిరి, ఆత్మకూరు రేంజ్‌ల పరిధిలో ఈ టైగర్ కారిడార్ ఏర్పాటుకానుంది.

- చంద్రశేఖర్, నెల్లూరు డీఎఫ్‌వో

రేపటి నుంచి గురువాయురప్పన్ ఆలయ పుష్కర మహా సంప్రోక్షణ

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరులోని అయ్యప్ప గుడి ప్రాంగణంలో ఉన్న గురువాయురప్పన్ మహావిష్ణువు ఆలయంలో ఆదివారం నుంచి 26వతేదీ వరకు పుష్కర మహాసంప్రోక్షణ అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ జీ శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య తెలిపారు. ఈ నెల 27 నుంచి జూలై 2వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు కూడా జరుగుతాయని పేర్కొన్నారు. 27న ఉదయం 108 కలిశాలతో అభిషేకం, గోపూజ, అదేరోజు సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 28వ తేదీ ఉదయం ధ్వజారోహణ, సుదర్శన హోమం, రాత్రి శేష వాహన సేవలు జరుగుతాయని తెలిపారు. 29వతేదీ ఉదయం విశేష హోమాలు, రాత్రి హనుమంత సేవ, 30వ తేదీ ఉదయం నిత్యపూజలు, హోమాలు, జూలై 1వతేదీ మహాకుంభా రాధన, తిరు కల్యాణం జరుగుతాయన్నారు. 2న ఉదయం చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని, భక్తులు పాల్గొనాలని కోరారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో యోగా చేస్తున్న పోలీస్ సిబ్బంది

గ్రామాల్లో కరువు కోరలు

- బతుకు భారమై ప్రజల వలస
- ప్రత్యామ్నాయం

చూపని ప్రభుత్వాలు

వరికుంటపాడు, జూన్ 21: జిల్లా కేంద్రానికి శివారు మండలాలు వరికుంటపాడు, సీతారామపురం. ఈ మండలాలు మెట్ట ప్రాంతాలు కావడంతో ఒకవైపు తీవ్ర వర్షాభావం, మరోవైపు సాగునీటి వసతులు లేక వ్యవసాయ భూములు బీళ్లను తలపిస్తున్నాయి. మరికొన్నిచోట్ల కంపచెట్లతో నిండి అడవులను తలపిస్తున్నాయి. జలాశయాలు, చెరువులు అడుగంటి పోవడంతో అధిక శాతం మంది రైతులు పంటలు సాగు చేయడం లేదు. అనుభవం లేకపోయినా ఇతరరంగాల్లో కూలీలుగా అవతారం ఎత్తాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. కృష్ణంరాజుపల్లి, నల్లబోతులవారిపల్లి, అలివే లుమంగాపురం, సాతువారిపల్లి, తూర్పుపాళెం, కొండ్రాజుపల్లి, నార్త్‌కొండాయపాళెం, దక్కనూరు గ్రామాల ప్రజలు, రైతులు బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై, విజయవాడ, గుంటూరు, వైజాగ్, నెల్లూరు, ఒంగోలు, తెలంగాణ ప్రాంతాలకు కుటుంబ సమేతంగా వలసలు వెళుతున్నారు. చిన్నపాటి వ్యాపారాలు, బేల్దారి, బొగ్గు, ఇటుక బట్టీలు, హోటళ్ల ఇతరత్రా రంగాల్లో కూలి పనులు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు.



అడుగంటిన గండిపాళెం జలాశయం



మరమ్మతులకు నోచుకోని కాలువ



జీవాలతో వలస వెళ్తున్న యజమానులు

గ్రామాల్లో మరింత అధ్వానం..

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. వనరులున్నా ఏళ్ల తరబడి సాగునీటికి నోచుకోకపోవడంతో పల్లె ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అప్పట్లో అధికశాతం మంది వ్యవసాయంపై ఆధా రపడి జీవనం సాగించేవారు. ప్రస్తుతం జీవనం భారంగా మారడంతో పొలాలను అమ్ముకొని గ్రామాలు వదిలి వెళుతున్నారు. అరకొరగా ఉన్న భూములు బీడుగా మారుతున్నాయి.

అందని సాగునీరు..

కూతవేటు దూరంలో గండిపాళెం, నక్కల గండి జలాశయాలు ఉన్నా ఫలితం లేకుండా పోయింది. పాలకులు, అధికారుల నిర్లక్ష్య వైఖరితో రైతులకు సాగునీరు అందని ద్రాక్షగానే మారింది. గతంలో వరి, పొగాకు, బత్తాయి, రాగి, సజ్జ, పెసర వంటి పంటలు సాగుచేసి జీవనం సాగించేవారు. అయితే కాలువల్లో సాగునీరు ముందుకు సాగే అవకాశం లేదు. అధ్వానంగా మారిన కాలువలు మరమ్మతులకు నోచుకోక పోవడంతో చెరువులు సైతం అడుగంటిపోయాయి. అలాగే పెద్దిరెడ్డిపల్లి వద్ద నిర్మాణం చేపట్టిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులు గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిలిచిపోవడంతో రైతుల ఆశలు నిరాశగానే మిగిలాయి. విద్యుత్ మోటర్లతో కొందరు రైతులు పంటలు సాగు చేసుకుంటు న్నారు. కనీసం మూగజీవాలు కడుపు నింపుకు నేందుకు పచ్చిక మేత, తాగునీటి వసతి లేకపోవడం దారుణం. చేసేదిలేక వాటిని యజమానులు అమ్ముకుంటున్నారు.

‘నేను బడికి పోతా’పై సమీక్ష

సీతారామపురం: నేను బడికిపోతా కార్యక్రమంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంఈవో, ఎంపీడీవో అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

వరికుంటపాడు, జూన్ 21: మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం యూటీఎఫ్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సభ్యత్వం పొందిన ఉపాధ్యాయులకు రశీదులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్‌వీ నారాయణ, సుబ్రమణ్యం, జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున, ఎం.సుబ్బారావు, ఆర్. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 21: ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, వినుకొండ ఎమ్మెల్యేగా ఆంజనేయులు విజయం సాధించడంతో శివాపురం గ్రామ టీడీపీ నాయకులు శీను ఆధ్వర్యంలో 15మంది బృందం తిరుమలకు పాదయాత్ర గా వెళుతున్నారు. ఈ క్రమంలో వారి పాదయాత్ర శుక్రవారం నర్రవాడకు చేరుకొంది. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు.

ఏ.సాగరం డీటీకి ప్రశంసలు

అనంతసాగరం, జూన్ 21: మండల డిప్యూటీ తహసీల్దారు గిరీష్‌కు ఆత్మకూరు ఆర్డీవో మధులత శుక్రవారం ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రంను అందజేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విశేష సేవలు అందజేసినందుకు ఈ ప్రశంసా లభించడంతో తోటి ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది ఆయన్ను అభినందించారు.

రాజముద్రతో పోషకాహార కిట్లు

ఉదయగిరి రూరల్, జూన్ 21: వైసీపీ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భవతులకు సరఫరా చేసే పోషకాహారం వస్తువులపై అప్పటి సీఎం జగన్ ఫొటోలు ఉండేవి. వాటిని తొలగించి టీడీపీ ప్రభుత్వం రాజముద్రను ముద్రించిన పోషకాహార కిట్లను కొత్తగా సరఫరా చేస్తోంది.

ఇంకా తొలగించని జగన్ ఫొటో

ఉదయగిరి, జూన్ 21: ప్రభుత్వం మారడంతో అన్నిచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలపై ఉన్న మాజీ సీఎం జగన్ ఫొటోలను అధికారులు తొలగిస్తున్నారు. కానీ మండలంలోని కొండాయపాళెం, ఉదయగిరి-1,2,3 సచివాలయాలపై మాజీ సీఎం జగన్ ఫొటో అలాగే వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లపై ఉన్న నేమ్ బోర్డు, నవరత్నాల లోగోలు ఉన్నాయి.



కొండాయపాళెం సచివాలయంపై ఉన్న మాజీ సీఎం జగన్ ఫొటో

ముగిసిన సంతానలక్ష్మి ఉత్సవాలు

ఉదయగిరి రూరల్, జూన్ 21: స్థానిక బీసీకాలనీ సమీపంలో వెలసిన సంతానలక్ష్మి ఉత్సవాలు ఈ నెల 17న ప్రారంభమైన శుక్రవారంతో ముగిశాయి. చివరిరోజు వేద పండితులు హోమాలు, ధనలక్ష్మి అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండ్ల పొంగళ్ల కార్యక్రమంలో భాగంగా భక్తులు వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. నూతన బుట్టల్లో పొంగళ్ల సామగ్రి సమకూర్చుని స్థానిక పోలేరమ్మ చెట్టు వద్ద నుంచి మెయిన్‌బజార్ మీదుగా ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో పొంగళ్లు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.



పొంగళ్ల సామగ్రితో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

మహాలక్ష్మమ్మ వేపమానుకు ప్రత్యేక పూజలు

సంగం, జూన్ 21: అమరపనాయుడు కండ్రికలో వెలసిన మహాలక్ష్మమ్మ ఆలయంలోని వేపమానుకు పసుపు, కుంకుమ పూలతో సుందరంగా అలంకరించి భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తూర్పు దళితవాడలోని మాతాపరమేశ్వ జాతర సందర్భంగా ఎద్దులబండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఎద్దుల బండ్ల యజమానులు రంగురంగులతో అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.

కోటేశ్వరస్వామికి రావణసేవ

బ్రహ్మోత్సవాల్లో భాగంగా దువ్వూరు కోటేశ్వరస్వామి శుక్రవారం తెల్లవారుజామున రావణసేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రావణుని విగ్రహంపై గంగా పార్వతీ సమేత స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి గజమాలలతో అలంకరించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వరికుంటపాడు: గువ్వాడి ఎస్సీ కాలనీలోని సీతారామస్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టిన వేడుకలో భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు దారిపొడవునా కడవలతో నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే శనివారం వసంతోత్సవం, పారువేట నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అంగన్‌వాడీల బడిబాట ర్యాలీ

సంగం, జూన్ 21: కొరిమర్లె మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మూడేళ్లు దాటిన పిల్లలను కేంద్రంలో చేర్చాలని ఫ్లెక్సీలతో తల్లులు, చిన్నారులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి ఉన్నారు.

డ్రాప్ అవుట్ విద్యార్థుల గుర్తింపు

అనంతసాగరం, జూన్ 21: ముత్తుకూరు ఎస్టీ కాలనీలో బడికి వెళ్లని ముగ్గురు విద్యార్థినులను శుక్రవారం ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించారు. అలాగే బడికి పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కార్యదర్శులు, సోషల్‌వెల్ఫేర్ అసిస్టెంట్లు బడిమానేసిన 14ఏళ్లలోపు వయసున్న విద్యార్థుల వివరాలు సేకరించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

వరికుంటపాడు, జూన్ 21: కనియంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో స్టూడెంట్స్ కిట్లను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యా దవ్ విద్యార్థులకు అందజేశారు. మితుకుల వెంకటేశ్వర్లు, కొండెపోగు ప్రసాద్, పవన్‌కుమార్, అన్నమయ్య పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు

కలువాయి, జూన్ 21: శాసనసభలో ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం కలువాయిలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, జగదల్ నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, సుందరయ్య యాదవ్, హరి నాయుడు, గంగవరపు చంద్రమౌళి, తిప్పిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రామ నారాయణరెడ్డి, కండే శ్రీనివాసులు, నూటేటి నరసింహులు యాదవ్, మాధవ నాయుడు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూరు, జూన్ 21: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బీజేపీ పట్టణాధ్యక్షుడు కరటంపాటి సుధాకర్, ఏపీ యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనిల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. తరలివచ్చిన యోగసాధకులతో కలిసి యోగా మాస్టర్లు అనిల్‌కుమార్, పెంచలరెడ్డి యోగాసనాలను సాధన చే యించారు. కార్యక్రమాల్లో ఆత్మకూరు ఉప విద్యా శాఖాధికారి బి.గోపాల్, 20వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, మండల విద్యాధికారి చలపతి, గార్లపాటి సురేష్ బాబు పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): పాపంపల్లి పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ ఖాజామొహిద్దీన్ యోగాపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కనసాని అదెమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ కిరణ్మయి, హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి పాల్గొన్నారు.

కలువాయి: ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధి పెంచల పుల్లయ్య విద్యార్థులకు యోగా నిర్వహించారు. మాజీ ఎంఈవో -2 శేషగిరిరావు, మాజీ ఎంఈవో బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉదయగిరి: గడ్డంవారిపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎంఈవో-2 తోట శ్రీనివాసులు యోగాసనాలు వేయించారు. అనంతరం హెచ్‌ఎం మాలకొండయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు. అయ్యవారిపల్లి, శకునాలపల్లి, గన్నేపల్లి పాఠశాలల్లో యోగా దినోత్సవం జరుపుకొన్నారు.




కలువాయిలో విద్యార్థుల యోగా..

వింజమూరు: బీజేపీ మండలాధ్యక్షులు డేగ మధుయాదవ్ స్థానిక వేదవ్యాస యోగా శిక్షణ కేంద్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పులిచెర్ల వెంకటనారాయణరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత సహకారదర్శి కోటేశ్వర రావు, యోగా గురువు నోటి మాల్యాద్రి పాల్గొన్నారు.

సీతారామపురం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా చేశారు.

ఏఎస్ పేట: బీజేపీ మండలాధ్యక్షుడు చెంచులరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో యోగా డేను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, షకీరా, సుశీల, ఆయాలు పాల్గొన్నారు.



ఆత్మకూరు: యోగాలో పాల్గొన్న ప్రముఖులు

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ఎమ్మెల్యేగా ఇంటూరి ప్రమాణస్వీకారం

- అభినందనలు తెలిపిన కుటుంబసభ్యులు, ముఖ్యనేతలు

కందుకూరు, జూన్ 21: కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసెంబ్లీలో సీఎం చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీశాఖామంత్రి నారా లోకేష్‌లను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కాగా ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, తదితర అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్య టీడీపీ నేతలంతా నాగేశ్వరరావును కలిసి అభినందనలు తెలిపారు. ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్‌లు అసెంబ్లీ గ్యాలరీలో కూర్చుని ప్రమాణస్వీకారాన్ని వీక్షించారు. అలాగే ఇంటూరి సన్నిహితులు, టీడీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్దసంఖ్యలో ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెళ్లారు.



ఇంటూరితో కుటుంబసభ్యులు, జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, తదితరులు

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కందుకూరు, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగా ఫర్ సైన్స్ అండ్ సొసైటీ అనే కాన్సెప్ట్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.రవికుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో, కందుకూరు డివిజన్ ఆయుష్ శాఖ వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలికలచే యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో స్వాతి, ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్లు పద్మజాకుమారి, లక్ష్మీకుమారి, విమల, రత్నావళి పాల్గొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో డిప్యూటీ ఈవో ప్రసాదరావు, ఎంఈవో సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. పట్టణంలోని తిరుమల ఫంక్షన్‌హాలులో గత పదిహేను సంవత్సరాలుగా ఉచిత యోగా శిక్షణనిస్తున్న యోగా శిక్షకులు రాజారావు, కొడాలి శ్రీధర్, కొండయ్యలను యోగాభ్యాసకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కావలిటౌన్ : స్థానిక రెడ్‌క్రాస్ యోగా కేంద్రం, రోటరి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జేబీడీఆర్ ఇండోర్ స్టేడియంలో యోగా గురువులు జనార్దన్‌రెడ్డి గురూజి, సావిత్రి గురూజీలు యోగాసనాలు చేయించారు. గురువులను, అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఆర్ శ్రీనివాసులు, అటవీ శాఖ అధికారి ప్రవీణ్, జేబీ ప్రిన్సిపాల్ ఆర్ మాల్యాద్రి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు దినేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, డాక్టర్ మాధవరెడ్డి, స్వర్ణలత, ఇలీంద్ర శ్రీవాణి పాల్గొన్నారు.

- బీజేపీ ఆధ్వర్యంలో పుల్లారెడ్డి నగర్‌లోని గొట్టిపాటి కల్యాణ మండపంలో యోగా గురువు జీ సుబ్బరాయుడు యోగా ప్రాముఖ్యతను వివరించి అందరితో ఆసనాలు వేయించారు. నేతలు వీవీ రంగారెడ్డి, బ్రహ్మానందం, సీవీసీ సత్యం, కమల, మాధవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
- విట్స్ ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ పర్యవేక్షణలో జేబీ స్టేడియంలో యోగా దినోత్సవం నిర్వహించారు.
- విశ్వోదయ బాలురోన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యోగా గురువు రమేష్ విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాథ్ చౌదరి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఖాదర్ బాషా, ఖాదర్‌బి, రమేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.
- శ్రీసాయి విద్యాసంస్థల అధినేత అయ్యలరెడ్డి పర్యవేక్షణలో జూనియర్ కళాశాల, పాఠశాలల్లో యోగా దినోత్సవం జరిగింది.



కందుకూరు : యోగా గురువులను సత్కరిస్తున్న అభ్యాసకులు



కావలిటౌన్ : కల్యాణ మండపంలో ఆసనాలు



ఉలవపాడు : యోగాసనాలు వేస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు



బిట్రగుంట : యోగాసనాలు వేస్తున్న వాకర్స్



కలిగిరి : సిద్ధనకొండూరులో విద్యార్థుల యోగా

ఉలవపాడు : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిను యోగాసనాలు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వలంటీర్ విశ్వనాథ్, పీడీ కే రమాదేవి, ఉపాధ్యాయులు ఆదిశేషయ్య, సీహెచ్ భాస్కర్, వీవీ సుబ్బారావు, ఆర్ ఫణిరాజు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలం బిట్రగుంట రైల్వే ఫుట్‌బాల్ క్రీడామైదానంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.స్వర్ణన్ రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్, లక్ష్మి, వాకర్స్ నూకసాని శ్రీనివాసులు యాదవ్, ఎఫ్ఏ.రాజు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి : స్థానిక జడ్పీ హైస్కూల్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అత్యుత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు నందనవనం ప్రభాకరరావు, హెచ్‌ఎం భీమేశ్వరరావు, ఎంఈవో సురేష్, పీఈటీ మురళి, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కో-కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకరరావు, కదిరి వెంకటరంగారావు, వాకా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. సిద్ధనకొండూరులో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారిణి రోహిణి ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ ఏ మాల్యాద్రి, హెచ్‌ఎం లక్ష్మీకాంతారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేవీకేలో వీఏఏ, వీహెచ్ఏలకు శిక్షణ

కందుకూరు, జూన్ 21: స్థానిక కృషి విజ్ఞానకేంద్రం (కేవీకే)లో కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఆర్‌బీకేలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు(వీఏఏ), ఉద్యాన సహాయకులు(వీహెచ్ఏ)లకు శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్‌బాబు, ఏడీఏ అనసూయల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏవోలు రాము, రవికుమార్, భరత్‌కుమార్, తిరుమలజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు: మాజీ ఎమ్మెల్యే

కావలిటౌన్, జూన్ 21: రౌడీయిజం చేస్తే ప్రజలే బుద్ధి చెబుత్తారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుల్లారెడ్డి నగర్‌లో ఆయన పర్యటించారు. అక్కడ కూల్చేసిన నివాస ప్రాంతాన్ని పరిశీలించి బాధితురాలితో మాట్లాడారు.

తిరుపతిలో రేపు కౌన్సిల్ సమావేశం

కలిగిరి, జూన్ 21: విద్యుత్ శాఖలో ఇప్పటి వరకు జనసేన పార్టీకి అనుబంధ సంఘం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ పార్టీకి అనుబంధంగా ఆవిర్భవిస్తున్న జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 23న తిరుపతిలో నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికుల సంఘ సభ్యుడు అన్నవరం శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిరుపతిలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు హాజరవుతారన్నారు. జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో తిరుపతికి తరలిరావలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణ, శేషయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

‘నేను బడికి పోతా’పై అవగాహన ర్యాలీ

కావలి, జూన్ 21: నేను బడికి పోతా కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం కావలి పట్టణం ముసునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లావణ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బడిబయట విద్యార్థులూ బడిలో చేరేవిధంగా అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు గోవిందయ్య, వెంకటసుబ్బయ్యలు పాల్గొని బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో 8 ఏళ్లు పనిచేసి పదవీ విరమణ చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు జీటీ స్వామిని సన్మానించారు. అనంతరం పాఠశాల పీడీ చంద్రిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బడిబాటలో అంగన్‌వాడీ చిన్నారులు

కొండాపురం, జూన్ 21: ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులను స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో చేర్చుకునే కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో జరిగింది. 5 ఏళ్లు పూర్తయిన 7 మంది చిన్నారులను 1వ తరగతిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.మాల్యాద్రి చేర్చుకున్నారు. వీరందరికీ ప్రీ స్కూల్ ధ్రువపత్రాలను అంగన్‌వాడీ వర్కర్ జి.అంకమ్మ అందచేశారు.



కొండాపురం : సరిఫికెట్లతో చిన్నారులు

బిట్రగుంట : బోగోలు మండలం సీఆర్‌పాలెం పంచాయతీ తాటిచెట్లపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు నిండిన పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారు. ముందుగా సెక్టార్ సూపర్ వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం పిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని మంజుల, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అంకమ్మ, విజయలక్ష్మి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

అల్లూరు, జూన్ 21 : వేసవిలో భూమికి మరింత బలాన్ని చేకూర్చేందుకు అనువైన పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. సబ్సిడీ పోను జీలగ కిలో రూ.44, జనుము కిలో రూ. 44, పిల్లిపెసర కిలో రూ.67కు పంపిణీ చేస్తారన్నారు.

టీడీపీ నేతల సంబరాలు

కావలి, జూన్ 21: కావలి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడంతో కావలిలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. తొలిసారిగా క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో అడుగు పెట్టడంతో టీడీపీ క్యాడర్, ఆయన అభిమానులు 30వ వార్డులోని గీతా మందిరంలో ఎమ్మెల్యే పేరు మీద పూజలు చేయించి అన్నదానం చేశారు. జామియా మసీద్ ఎదుట రైల్వేరోడ్డులో ముస్లింలు మిఠాయిలు పంచి పెట్టారు. 8వ వార్డు కొత్త బజారులో బాణసంచాకాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్‌గా కొండారెడ్డి

కావలిటౌన్, జూన్ 21: కావలి పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కేర్‌టేకర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఇటీవల పీఆర్‌సీఎన్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆయనను శుక్రవారం కోటమండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో 10ఎ నావెల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదంగవే, సీఐ అరుణ్‌శర్మలు భుజ కీర్తులు ధరింపచేసి సత్కరించారు. కొండారెడ్డి మాట్లాడుతూ పాఠశాల సహచర ఉపాధ్యాయుల సహకారం, కమాండింగ్ ఆఫీసర్ల ప్రోత్సాహంతో ఎన్‌సీసీకి అంకితభావంతో చేసిన సేవకు గుర్తింపుగా థర్డ్ ఆఫీసర్‌గా గుర్తింపు లభించడం సంతోషంగా ఉందన్నారు.

బాలుడి అదృశ్యం

కందుకూరు, జూన్ 21: వలేటివారిపాలెం మండలం కళవళ్లకు చెందిన దుగ్గిరాల అభిలాష్(చింటు) అనే 17 ఏళ్ల బాలుడు అదృశ్యమయ్యాడు. గురువారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అభిలాష్ రాత్రికి కూడా తిరిగి రాకపోవటంతో చుట్టుపక్కల అన్ని ప్రాంతాలలో గాలించినా ఫలితం లేక శుక్రవారం బాలుడి తల్లిదండ్రులు రాఘవులు, గోవిందమ్మలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



దుగ్గిరాల అభిలాష్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బిట్రగుంట, జూన్ 21: బోగోలు మండలం నాగులవరం పంచాయతీ చెన్నారెడ్డిపాలెంకు చెందిన బేల్దారి మేస్త్రీ కొక్కటి శ్రీరాములు (50) గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడి కావలి ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స మృతి చెందినట్లు దగదర్తి పోలీసులు శుక్రవారం తెలిపారు. లైన్స్‌నగర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఫుట్‌పాత్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భర్త మృతిని భార్య రమణమ్మ కన్నీరు మున్నీరుగా రోదించింది.



సరుకులను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

నాణ్యమైన నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

ఒంగోలు(కల్చరల్), జూన్ 21 : రేషన్‌కార్డుదారులకు సరఫరా చేసే బియ్యం, కందిపప్పు, నూనె నాణ్యమైనవిగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒంగోలులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి అక్కడి సరుకుల నాణ్యతను పరిశీలించారు. సరుకుల నాణ్యతతో పాటు వాటి పరిమాణం కూడా నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. కందిపప్పు ప్యాకెట్లను తూకం వేసి చూశారు. రేషన్ సరుకుల నిల్వకు సంబంధించిన రికార్డుల నిర్వహణ కూడా పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. వీటికి సంబంధించిన రికార్డులను జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో జీవీ.సుబ్బారెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, తూనికలు,కొలతలశాఖ అధికారులు పాల్గొన్నారు.

కూరగాయల ధరల పెరుగుదలపై సమీక్ష

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: ఇటీవల కాలంలో కూరగాయల ధరలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, కూరగాయల వ్యాపారులు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం టమోటా ధరలు అత్యధికంగా ఉన్నాయని, చిత్తూరు జిల్లాలోని మార్కెట్ల నుంచి ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించి దిగుమతి చేసుకొని సరసమైన ధరలకు లాభనష్టాలు లేని విధంగా రైతు బజారుల్లో అమ్మాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలానే రైతులు తమ కూరగాయలను రైతు బజారుల్లో ప్రత్యక్షంగా గాని లేదా ఆసక్తి ఉన్న వారు పరోక్ష పద్ధతిలో మంచి ధరకు అమ్మటానికి ముందుకు రావాలన్నారు. కూరగాయల కొరతను కృత్రిమంగా సృష్టించి, నిల్వచేసి ధరలు పెంచే వ్యాపారులను కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులను జేసీ ఆదేశించారు.

పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులకు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సామాజిక సేవా రంగంలో 2024 సంవత్సరానికి విశిష్ట సేవలు అందించిన వారు తమ వివరాలను పద్మ అవార్డ్సు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఆ దరఖాస్తును, ఇతర వివరాలను ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టెప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ, ఒంగోలు కార్యాలయంలో జూలై 5వ తేదీలోపు ధృవపత్రాలతో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9182891095 సెల్ నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: గత 15 రోజులుగా నిలిచిపోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శుక్రవారం ఒంగోలులో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అర్జునరావును కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి జిల్లా అంతటా ఉపాధి హామీ పనులు ఆగిపోయాయని, వ్యవసాయ పనులు పూర్తిగా లేని సమయంలో పేదలు ఉపాధి పనులపైనే ఆధారపడతారన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం క్షేత్రస్థాయిలో అధికారుల బదిలీలు, ఇతర కారణాల చేత ఉపాధి పనులు నిలిచిపోయాయని చెప్పారు. అదేవిధంగా గత ఆరు వారాలుగా చేసిన పనికి వేతనాలు విడుదల కాలేదని కూడా తెలిపారు. అనంతరం పీడీ మాట్లాడుతూ సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నెలాఖరు లోపు బకాయిలు విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్షల అవకతవకలపై విచారణ చేయాలి

ఒంగోలు(కల్చరల్), జూన్ 21: వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని సాయిబాబా గుడి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సీహెచ్.వినోద్ మాట్లాడుతూ నీట్ పరీక్షపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుందన్నారు. చివరికి సుప్రీంకోర్టు కేంద్రానికి నీట్‌ను నిర్వహించిన ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు కదలికవచ్చిందని, దీనిపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బండి వీరాస్వామి, ఆనంద్, అఖిల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మోటార్‌సైక్లిస్టు దుర్మరణం

ఒంగోలు(క్రైం), జూన్ 21: కారు ఢీకొని మోటార్‌సైక్లిస్టు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి 12.30 గంటలకు చీరాల రోడ్డులో మద్దిరాలపాడు సమీపంలో శ్రీజీ కాలేజీ వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో ఒంగోలు నగరం భాగ్యనగర్ 4వలైన్‌లోని 7 అడ్డరోడ్డులో నివాసం ఉంటున్న గాదె వెంకటసత్యనారయణరెడ్డి(35)మృతిచెందాడు. వివరాలలోకి వెళితే.. వెంకటసత్యనారాయణరెడ్డి గురువారం రాత్రి 11.30కు ఇంటి నుంచి మోటార్‌సైకిల్‌పై బయలుదేరి వెళుతూ మార్గమధ్యలో ప్రమాదానికి గురయ్యాడు. అయితే రాంగ్‌రూట్‌లో మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో వెంకట సత్యనారాయణరెడ్డి పైగా కారు వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి రాదాడి పోటీలు

సింగరాయకొండ, జూన్ 21: వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రాదాడి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకాశం, బాపట్ల, గుంటూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాలకు చెందిన 18 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. వీటిలో తెలంగాణకు చెందిన ఎడ్ల జత కూడా పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలు అర్ధరాత్రి వరకూ ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతి

తాళ్లూరు, జూన్ 21: మండలంలోని తూర్పుగంగవరంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటారుసైక్లిస్టు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. దర్శి మండలం చెరువుకొమ్ముపాలెంకు చెందిన ముత్తుకూరు బ్రహ్మయ్య(40) కొంత కా లంగా మేదరమెట్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన తల్లి తూర్పుగంగవరంలో ఉంటుంది. శుక్రవారం ఉదయం తల్లిని పలకరించి తిరిగి మోటారు సైకిల్‌పై మేదరమెట్లకు తిరిగి బయలుదేరాడు. ఈక్రమంలో గ్రామంలోని జాహ్నవి స్కూల్ వద్దకు వెళ్లగానే రోడ్డుపై పడిన గుంతలను తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.

క్షతగాత్రుని పరిస్థితి ఆందోళ నకరంగా ఉండటంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బ్రహ్మయ్య మధ్యాహ్నం మృతి చెందాడు. ఒంగోలు పోలీసులు తా ళ్లూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు స్థా నిక హెచ్‌సీ కోటిరెడ్డి కేసు నమోదు చేశారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

దొనకొండ, జూన్ 21: దొనకొండ రైల్వేస్టేషన్ ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. దాదాపు 55 సంవత్సరాల వయస్సు కల్గిన గుర్తు తెలియని వ్యక్తి ఆరోగ్యం క్షీణించి నడవలేని పరిస్థితుల్లో రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉండేవాడు. శుక్రవారం ఉదయం నుంచి సదరు వ్యక్తి అపస్మారకస్థితిలో పడిఉండటంతో పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు పరిశీలించి మృతిచెందినట్లు గుర్తించి ఆ వ్యక్తికి సంబంధించి ఆచూకీ తెలియకపోవటంతో మృతదేహాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

..అనే నేను..!

- కొలువుదీరిన కొత్త ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం
- ఉత్సాహంగా కార్యక్రమం
- ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల సంబరాలు చేసుకున్న పార్టీశ్రేణులు

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి): తాజా ఎన్నికల్లో గెలుపొందిన కొత్త ఎమ్మెల్యేలు కొలువుదీరారు. అసెంబ్లీలో శుక్రవారం వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. 16వ శాసనసభకు ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 13న జరగ్గా ఓట్ల లెక్కింపు ఈ నెల 4వతేదీన జరిగిన విషయం విదితమే. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నిక అయిన ఎమ్మెల్యేలకు కౌంటింగ్ ముగిసిన వెంటనే సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అప్పటినుంచి మరుసటి రోజు రాత్రి ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాల వారీ గెలుపొందిన ఎమ్మెల్యేల జాబితాతో గెజిట్ ప్రకటన చేసింది. పక్షం రోజుల తరువాత అసెంబ్లీలో సభ్యులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం జరిగింది.

తొలుత స్వామి.. ఆ తర్వాత ఎమ్మెల్యేలు

రెండు రోజులపాటు జరిగే 16వ శాసనసభ సమావేశాలు అమరావతిలోని అసెంబ్లీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రారంభం కాగా తొలుత ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఆ తరువాత వరుసగా ఆయన మంత్రివర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ బుచ్చయ్యచౌదరి అనంతరం అక్షరక్రమంలో వ్యక్తుల పేర్ల ప్రకారం ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ ప్రకారం చంద్రబాబు కేబినెట్‌లో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌లు తొలుత ప్రమాణ స్వీకారం చేయగా అనంతరం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అయిన దామచర్ల జనార్దనరావు, బీఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, ఎంఎం. కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు, బూచేపల్లి శివప్రసాద రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌లు ప్రమాణస్వీకారం చేశారు.

బీఎన్ ఇంగ్లీషులో.. మిగతా తెలుగులో..

వారిలో విజయ్‌కుమార్ ఇంగ్లీషులో ప్రమాణస్వీకారం చేయగా మిగిలిన వారు తెలుగులో చేశారు. ఇంచుమించు అందరూ దైవసాక్షిగా ప్రమాణం చేశారు. తొలుత శాసనసభ్యునిగా రాజ్యాంగం పట్ల విశ్వాసం, విధేయతా చూపుతానని ప్రమాణం చేసి అనంతరం అసెంబ్లీలో సభ్యులు అయినందున సభా నియమాలు, నిబంధనలకు కట్టుబడి ఉంటానని ప్రమాణం చేశారు. ప్రమాణం అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరిని ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా శాసనసభ సమావేశం శనివారం కూడా జరగనుంది. అందులో స్పీకర్ ఎన్నిక జరగనుండగా అ సమావేశం ముగిసిన అనంతరం ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలకు తిరిగి రానున్నారు.

పలు ప్రాంతాల్లో సంబరాలు

తమ ప్రాంత శాసనసభ్యులుగా ఎన్నికయిన వారు అసెంబ్లీలో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జిల్లాలోని పలుప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. ఒంగోలులో టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు నేతృత్వంలో స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు. కనిగిరి, పామూరు ఇతర పలు ప్రాంతాల్లో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవితం

- కలెక్టర్ దినేష్‌కుమార్
- ఘనంగా యోగా దినోత్సవం



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్, ఎస్పీలు

ఒంగోలు(కల్చరల్/క్రైం), జూన్ 21 : నిత్యం యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవనంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా జైలులో జైలు సూపరింటెండెంట్ వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగాసనాల ప్రదర్శనలో కలెక్టర్, ఎస్పీ, జైలు అధికారులు, ఆయుష్ అధికారులు, ఖైదీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జైలు ప్రాంగణంలో నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. రోజూ ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. యోగాపై యువతలో అవగాహన పెంచేందుకు ఇటీవల 3200 మంది విద్యార్థులతో యోగాసనాలు, సూర్యనమస్కారాలు నిర్వహించామన్నారు. యోగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజెప్పేందుకు జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ సునీల్ మాట్లాడుతూ యోగా సాధన వల్ల ఖైదీలలో ఉత్సాహం, మానసిక పరివర్తన కలుగుతుందన్నారు. రోజూ యోగాసనాల సాధన అలవాటు చేసుకోవాలని చెప్పారు. జైలు సూపరింటెండెంట్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 10 రోజులుగా పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖైదీలకు యోగాసాధన కార్యక్రమం, సూర్యనమస్కారాలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్ రమేష్, ఆయుష్ శాఖ ఆర్డీ డాక్టర్ పద్మావతి, ఎస్ఎంవో డాక్టర్ భ్రమరాంబ, జీజీహెచ్ ఆర్ఎంవో డాక్టర్ చైతన్య వర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భీమ్‌నాథ్, ఎంఈవో కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

ఒంగోలు(విద్య), జూన్ 21: జిల్లాలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మోకాలడ్డటంతో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అయితే విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులు అమలుచేయక పోవడంతో యాజమాన్యాలు అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కోర్టుల ద్వారా న్యాయపరమైన వివాదాలకు భయపడి పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు.

సాధారణ ఎన్నికలకు పూర్వం గిద్దలూరు సెయింట్‌పాల్స్ యాజమాన్యంలోని హైస్కూళ్లు ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 14 పోస్టుల భర్తీకి అధికారులు అనుమతిచ్చారు. అయితే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో ఈ పోస్టుల భర్తీ నిలిపివేశారు.

ఎన్నికల సంఘం మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఎత్తివేయడంతో ఈ పోస్టుల భర్తీకి కమిషనర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. జె.పంగులూరు మండలం ముప్పవరం హైస్కూలు, ఒంగోలు ఏబీఎం హైస్కూలు, గుడిపాటిపల్లి కేవీఎం హైస్కూలు, చీరాల రామకృష్ణాపురం ఎంఎస్ హైస్కూల్‌లో పోస్టుల భర్తీకి కమిషనర్ అనుమతించారు. ఈ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

కనులపండువలా వరాహ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు

- హనుమంతు, గరుడ వాహనాలపై విహరించిన స్వామి
- విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా దేవస్థానం



విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా దేవస్థానం



హనుమంత వాహనంపై విహరిస్తున్న స్వామివారు

సింగరాయకొండ, జూన్ 21 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు కనులపండువలా జరుగుతున్నాయి. ఆరోరోజైన శుక్రవారం మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లు రాజ్యలక్ష్మి, గోదాదేవి, యోగానంద లక్ష్మీ న ర సిం హ స్వా మి, స్వయంభు అంజనేయుడిని విశేషంగా అలకరించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారు భక్తులకు మోహిని రూపంలో దర్శనమిచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి స్వామివారు గరుడ వాహనంపై కొలువుదీరారు. గరుడసేవ సందర్భంగా చేసిన పూల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. కాగా శుక్రవారం తెల్లవారు జామునా స్వామి హనుమంత వాహనంపై గ్రామ పురవీధుల్లో విహరించారు. ఈ సందర్భంగా కేరళ కళాకారులు వాయించిన చండీమేళం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాలక్ష్మీనరసింహాచార్యులు, అర్చక లక్ష్మీనరసింహాచార్యులు, నందకిషోర్, యాజ్ఞీకం సుదర్శనాచార్యులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాల్గొన్నారు. రాత్రికి శ్రీకృష్ణ యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాటకచేరి దేవస్థానం తరపున ఏర్పాటు చేసిన కోలాటం, భక్తచింతామణి నాటకం భక్తులను అలరించాయి.



చండీ మేళాన్ని వాయిస్తున్న కేరళ కళాకారులు

మెట్లపూజ చేసిన మహిళలు

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా మహిళలు స్వామివారికి మెట్లపూజ చేశారు. అలా చేయడం వల్ల తాము అనుకున్న కోరికలు నెరవేరతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నేపథ్యంలో గరుడసేవకు అధికసంఖ్యలో తరలివచ్చిన మహిళలు పసుపు, కుంకమలతో స్వామి మెట్లను అలంకరించి పూజించారు.

నేడు వసంతోత్సవం

స్వామికి శనివారం ఉదయం చప్పరసేవ జరుగుతుంది. రాత్రికి వసంతోత్సవం ఉంటుంది. అనంతరం తెల్లవారు జామున గజవాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. గజోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ యాదవ యూత్‌ఫోర్స్ ఆధర్యంలో సినీ పాటకచేరి, దేవస్థానం ఆధర్యంలో శ్రీరామంజనేయ యుద్ధం, ప్రత్యేక నాదస్వర కచేరి ఏర్పాటు చేశారు.

విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి



డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు

ఒంగోలు(క్రైం), జూన్ 21: జిల్లాలో పలు విద్యాసంస్థలకు చెందిన బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని రవాణాశాఖ కార్యాలయంలో బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డీటీసీ సుశీల మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీల బస్సు డ్రైవర్లు పూర్తిగా ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులను క్షేమంగా వారి ఇళ్ల వద్ద దించాల్సిన బాధ్యత బస్సు డ్రైవర్ చేతుల్లో ఉంటుందని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగే సమయంలో కచ్చితంగా వారు నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే బస్సును ముందుకు కదిలించాలని సూచించారు. బస్సు ప్రతిరోజు నడిపేందుకు అనువుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించాలని కోరారు. కాగా సదస్సుకు సుమారు 200 మంది డ్రైవర్లు హాజరవగా, వారందరికీ ఉచితంగా ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంవీఐలు ఎ.కిరణ్‌ప్రభాకర్, కె.రామచంద్రరావు, సురేంద్రప్రసాద్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఏరువాకలో పాల్గొన్న బోర్డు అధికారులు, రైతు ప్రతినిధులు

అప్రమత్తత లేకుంటే అవస్థలే!

- ప్రపంచ దేశాల్లో పెరిగిన పంట, ఇక్కడ తగ్గించాలి
- పొగాకు రైతులకు బోర్డు చైర్మన్, ఈడీ స్పష్టీకరణ
- ఒంగోలు-2 కేంద్రంలో ఉత్సాహంగా సాగిన ఏరువాక

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో పొగాకు సాగులో రైతులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్, ఈడీ శ్రీధర్‌బాబులు సూచించారు. ప్రపంచ దేశాలలో పంట అధికంగా సాగైందని, ఆ ప్రభావం వచ్చే ఏడాది ఇక్కడ మార్కెట్‌పై ఉంటుందని చెప్పారు. పొగాకు రైతులు ఏటా నిర్వహిస్తున్న ఏరువాక కార్యక్రమాన్ని ఒంగోలు-2 వేలం కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించారు. వేలం కేంద్ర రైతు కమిటీ అధ్యక్షుడు వడ్డెళ్ల వరప్రసాద్, ఇతర రైతు ప్రతినిధులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బోర్డు చైర్మన్, ఈడీ, పలువురు సీనియర్ అధికారులు, కంపెనీల మేనేజర్లు అరకలు కట్టి పొలం దున్నారు. మూడు జతల ఎడ్లతో ఏరువాక సాగింది. అక్కడ వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరలు వచ్చే ఏడాది ఉండే అవకాశాలు లేవన్నారు. వాస్తవ పరిస్థితిని గుర్తించి పంట సాగు, ఉత్పత్తిని బోర్డు అనుమతి మేరకే చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ధరలను చూసి రైతులు వచ్చే సీజన్‌కు భారీగా పొలం కౌలుకు తీసుకుంటున్నారని, బ్యారన్ అద్దెలు పెంచి తీసుకొంటున్నారని, దానివల్ల ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. బ్రెజిల్, జింబాబ్వే, చైనాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్నందున ఆ ప్రభావం వచ్చే ఏడాది ఇక్కడ ధరలపై పడుతుందని చెప్పారు. గత ఏడాది వలనే ఈ ఏడాది కూడా అపరాధ రుసుం రద్దుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్, ఈడీలతోపాటు అధికారులు, వివిధ కంపెనీల మేనేజర్లు, పలువురు రిటైర్డ్ మేనేజర్లను రైతు ప్రతినిధులు సన్మానించారు. బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసు, డైరెక్టర్లు ప్రసాదరావు, బ్రహ్మయ్య బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, జీపీఐ ప్రతినిధి ప్రభాకర రావు, ఐటీసీ ప్రతినిధి శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఆర్ఎం లక్ష్మణరావు పాల్గొన్నారు.

26న మంత్రి స్వామి బాధ్యతల స్వీకరణ

- ఓఎస్‌డీగా కామేశ్వరరావు

ఒంగోలు, జూన్ 21(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ఈ నెల 26వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా, తరువాత రెండురోజులకు శాఖలు కేటాయించిన విషయం విదితమే. ఈ క్రమంలో నాలుగైదు రోజులుగా వివిధ శాఖల మంత్రులు వారికి కేటాయించిన శాఖల బాధ్యతలను అమరావతిలోని సచివాలయంలో తీసుకొంటున్నారు. అలా డాక్టర్ స్వామి 26న బాధ్యతలు స్వీకరించనున్నారు. సచివాలయంలో 3వ బ్లాక్ మొదటి అంతస్తులో మంత్రి స్వామికి ప్రభుత్వం చాంబర్‌ను కేటాయించింది. అక్కడ అవసరమైన మరమ్మతులను ప్రస్తుతం చేస్తుండగా ఈనెల 26న మధ్యాహ్నం శాస్త్రోక్తంగా బాధ్యతలను డాక్టర్ సామి స్వీకరించనున్నారు.

ఇదిలా ఉండగా మంత్రి స్వామికి ప్రభుత్వం తరఫున ఓఎస్‌డీగా జిల్లాకే చెందిన డిప్యూటి కలెక్టర్ స్థాయి అధికారి శిరిగిరి కామేశ్వరరావు రానున్నారు. గతంలో టంగుటూరు, జరుగుమల్లి మండలాలతో పాటు ఒంగోలు కలెక్టరేట్‌లో తహసీల్దార్ హోదాలో పనిచేసిన కామేశ్వరరావు ఉద్యోగోన్నతి పొంది ఏడాది కాలంగా నంద్యాలలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ప్రాజెక్టుల విభాగంలో పనిచేస్తున్నారు. ఆయనను ఓఎస్‌డీగా నియమించాలని మంత్రి స్వామి జీఏడీ అధికారులకు లేఖ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు రానున్నాయి.